بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: **8**

సంచిక : **36**

వార్షిక చందా 600/-రూ॥

**07 సెప్టెంబర్ 2023 క్రీ, శ. 20 సఫర్ 1445 హి,ఖ. 07 తబూక్ 1402 హి, శ.**

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَالَّذِیۡنَ اٰمَنُوۡا بِاللّٰہِ وَرُسُلِہٖ
وَلَمۡ یُفَرِّقُوۡا بَیۡنَ اَحَدٍ مِّنۡہُمۡ
اُولٰٓئِکَ سَوۡفَ یُؤۡتِیۡہِمۡ اُجُوۡرَہُمۡ

అనువాదం: అల్లాహ్‌ను అతని ప్రవక్తలను విశ్వసించి వారిలో ఎవరి మధ్య భేదములను పాటింపని వారికే అతడు తప్పక ప్రతిఫలమును ప్రసాదించును. అల్లాహ్ క్షమానుగణ ప్రపూర్ణుడు, పరమ కారుణ్యమూర్తి.

(అన్నిసా: 153)

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمۡرِہٖ وَاَمۡرِہٖ

**మృతుల నుండి సహాయమును ఆర్జించమని అల్లాహ్ తాలా ఎక్కడ పేర్కొనలేదు..**

**ఎవరైతే అల్లాహ్‌ను పొందాలను కుంటున్నారో, అజేయుడైన, సుస్థిరుడైన అల్లాహ్‌ను పొందాలనుకుంటున్నారో వారు సజీవుల మార్గంను అన్వేషించాలి. ఎందుకనగా మన అల్లాహ్ అజేయుడు. అతనికి మరణం లేదు. కావున ఎవరి దేవుడైతే నిర్జీవుడో, ఎవరి ధార్మిక గ్రంథాలు నిర్జీవ స్థితిలో ఉన్నాయో వారు మృతుల నుండి శుభములను ఆశించుచున్నచో ఇందులో ఆశ్చర్యపోవలసిన విషయమేమున్నది?....**

### మృతులను సహాయము ఆర్జించడం సమంజసం కాదు:

అన్ని విషయాల సారంశమేమనగా, మృతుల నుండి సహాయమును ఆర్జించమని అల్లాహ్ తాలా ఎక్కడ పేర్కొనలేదు. నిజానికి సజీవులకు చెందిన ప్రస్తావనయే ఉన్నది. ఇస్లాంను సజీవులకు అప్పగించి అల్లాహ్ తాలా చాలా గొప్ప ఉపకారమును చేశాడు. ఒకవేళ ఇస్లాంను మృతులకు అప్పగించినచో ఎలాంటి విపత్తు వచ్చేదో? ఊహా కందేది కాదు. మృతుల సమాధులు ఎక్కడో కనుమరుగై పోయాయి. ముల్తాన్‌లో తక్కువ సంఖ్యలోనే సమాధులు ఉన్నాయా?. ఏ సమాధి వద్దకు వెళ్ళిన కూడ ముజావర్లు బట్టలు విప్పించే పనులలోనే ఉంటారు. పాక్ పఠన్ లో మృతుల సమాధుల వద్ద ఏమేమి జరుగుతుందో చూడండి?. అజ్మీర్‌కు వెళ్ళి చూడండి!. దురాచారాలు, అసాంఘీక కర్యాక్రమాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో చూడండి!. మొత్తానికి మృతుల వద్ద చూసినచో వారి సమాధుల వద్ద దురాచారాలు, అసాంఘీక కార్యక్రమాలు తప్ప మరేమి కనిపించవు అనే విషయాన్ని తెలికగా అర్థం చేసుకోవచ్చును. అల్లాహ్ తాలా సీరాతే ముస్తఖీమ్‌ను నిర్ధారించడం జరిగింది. అది సజీవులు నడిచే మార్గం. అది మృతుల మార్గం కాదు. కావున ఎవరైతే అల్లాహ్‌ను పొందాలను కుంటున్నారో, అజేయుడైన, సుస్థిరుడైన అల్లాహ్‌ను పొందాలనుకుంటున్నారో వారు సజీవుల మార్గంను అన్వేషించాలి. ఎందుకనగా మన అల్లాహ్ అజేయుడు. అతనికి మరణం లేదు. కావున ఎవరి దేవుడైతే నిర్జీవుడో, ఎవరి ధార్మిక గ్రంథాలు నిర్జీవ స్థితిలో ఉన్నాయో వారు మృతుల నుండి శుభములను ఆశించుచున్నచో ఇందులో ఆశ్చర్యపోవలసిన విషయమేమున్నది?. కాని ఒక స్వచ్ఛమైన ముసల్మానుడి అల్లాహ్ సజీవుడు, అతని ప్రవక్త సజీవుడు. అతని ధర్మగ్రంథము సజీవమైనది, అతని ధర్మము శాశ్వతముగా సజీవంగా ఉండునదై అన్ని కాలాలలో దేవుని సజీవ అస్థిత్వమును ప్రదర్శించుటకై ఒక సజీవ మానవుడు అవతరించి ఒక సజీవ విశ్వాసాన్ని పెంపొదించుచున్నచో వాటి అన్నింటిని వదిలివేసి ఒక వ్యక్తి పాడుబడిన ఎముకలు మరియు సమాధుల చుట్టూ తిరుగుచున్నచో నిజానికి ఇది ఆశ్చర్యకరమైన మరియు విచారించదగిన విషయమే.

### సజీవుల సాన్నిహిత్యాన్ని అన్వేషించండి!.

కావున మీరు సజీవుల సాన్నిహిత్యాన్ని అన్వేషించండి!. పదే పదే వారి వద్దకు వచ్చి కూర్చోండి!. ఒకటి రెండు సార్లు వచ్చి కూర్చున్నంత మాత్రమున ప్రభావితులు కారని నేను ముందే చెబుతున్నాను. అభివృద్ధి క్రమ క్రమముగా జరుగుతుంది. ఇది సృష్టి ధర్మం. ప్రవక్తుత్వ మార్గంలో కొనసాగునట్టి పరంపరలో కూడ క్రమక్రమేణ అభివృద్ధి కొనసాగు ప్రక్రియ ఉంటుంది. కావున మీరు అనుచరులు (రిజ్వానుల్లాహ్) వలే మీ వ్యాపారాలను వదిలి పదే పదే కొంత సమయం వరకు సాన్నిహిత్యంను అవలంభించుము. ఫలితముగా అనుచరులు చూసిన దానిని మీరు కూడ చూస్తారు. అంతేగాకుండా హజ్రత్ అబూబకర్ రజి , హజ్రత్ ఉమర్ రజి, మరియు ఇతర అనుచరులు రిజ్వానుల్లాహ్‌లు పొందిన వాటిని మీరు కూడ పొందుతారు.

**(మల్ఫూజాత్, సంపుటి 1, పుట 472, ఖాదియాన్ 2018)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### కొంత అప్పను తగ్గించడం...

(2418) హజ్రత్ కఅబ్ రజియల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు. వారు రజి (హజ్రత్ అబ్దుల్లాహ్ ) బిన్ అబీ హద్‌రజ్ రజిను తన దగ్గరి నుండి తీసుకున్న అప్పును చెల్లించమని మస్జిద్‌లో అడిగారు. ఈ విషయంలో వారు ఎంత బిగ్గరగా మాట్లాడుకుంటున్నారు అనగా నిజానికి ఇంట్లో ఉన్నటు వంటి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ వారి మాటాలను విన్నారు. కావున హుజూర్ (స) తమ గదికి ఉన్నటు వంటి పరదాను ప్రక్కకు జరిపి అటువైపు చూస్తూ, వారిని పిలిచారు. ఓ కఅబ్ రజి! అందుకు వారు రజి వస్తున్నాను ఓ దైవ ప్రవక్తా! అని సమాధానం ఇచ్చారు. హుజూర్ (స) మరల నీవు ఇచ్చిన అప్పులో నుండి ఈ మెరకు తగ్గించుము అని అన్నారు. ఆపై సగ చేస్తూ సగం అని సూచించారు. అందుకు హజ్రత్ కఅబ్ రజి ఓ దైవ ప్రవక్తా! నేను తగ్గించాను అని సమాధానం ఇచ్చారు. అప్పుడు హుజూర్ (స) అబ్దుల్లాహ్ రజితో వెళ్ళుము ముందుగా అతని అప్పు చెల్లించుము అని అన్నారు.

### సామూహిక నమాజ్ యొక్క ప్రాధాన్యత...

(1420) హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నమాజ్ చదువించుము అని నేను మరొకరిని ఇమాంగా నియమించి ఎవరైతే ఇళ్ళలో ఉండి కూడ నమాజ్‌కు రాని వారు ఉన్నారో వారి ఇళ్ళకు వెళ్ళి వారు లోపల ఉండగానే నేను బయటి నుండి వారి ఇళ్ళకు నిప్పు పెట్టాలని సంకల్పించు కున్నాను. (సహి బుఖారి కితాబుల్ ఖుసూమాత్, సంపుటి 4, ప్రచురణ 2008 ఖాదియాన్)

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు... నమాజ్ అనగా తన దైవాన్ని దర్శించుకోవడం. దైవదర్శనం ఒక అనుగ్రహం. తన దైవాన్ని దర్శించుకోవడాన్ని ఏ వివేక వంతుడు భారంగా భావించడు.**

సయ్యిదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు బనీ ఇస్రాయీల్ అధ్యాయపు 80 వ సూక్తి “**వమినల్లయిలి ఫత హజ్జద్ బిహి నాఫిలతన్ ల్లక అసా అన్ య్యబ్‌అసక రబ్బుక మఖామ మ్మహమూద**”ను విశ్లేషిస్తూ ఇలా పేర్కొన్నారు.

ఈ సూక్తిలో తహజ్జుద్ బిహీ యొుక్క మూలం ఖుర్ఆన్ కరీంను సూచిస్తుంది. దీని అర్థమేమనగా ఈ నమాజ్‌లో ప్రత్యేకించి ఖుర్ఆన్ కరీం పారాయణం వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి.

తహజ్జుద్ అనగా నిద్రపోయిన తరువాత మేల్కొనడం. అందుకే తహజ్జుద్ నమాజ్ చదవడానికి ముందు నిద్రపోవడం తప్పనిసరి. కావున రాత్రి మొత్తం మేల్కొని ఎవరైతే ఆరాధనలు చేస్తారో వారివి ప్రార్థనలు అనబడవు. వారు ధర్మశాస్త్ర ఆకాంక్షను నిర్వర్యం చేస్తున్నారు. ఇలాంటి ప్రార్థనలు ఖుర్ఆన్ కరీం ఆకాంక్షలకు కూడ భిన్నమైనవే. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎల్లప్పుడు ప్రథమ రాత్రివేళలో నిద్రించేవారు. చివరి రాత్రి సమయంలో మేల్కొని తహజ్జుద్ సల్పేవారు.

ఈ సూక్తిలో అల్లాహ్ తాలా తెల్పిన విషయమేమనగా ప్రార్థనలు చేయు అవకాశం లభించడం కూడ ఒక దైవానుగ్రహమే. కాని నమాజ్‌ను భారంగా భావించుకొనే వారిపై విచారకరం. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. (10వపేజిలో....)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## తనకు నచ్చిన మతాన్ని ఎంచుకోవడం ఒక వ్యక్తి యొక్క ప్రాథమిక హక్కు .

## అట్టి హక్కును ఏ సంస్థగాని, ఏ వ్యవస్థ గాని ఆ వ్యక్తి నుండి దూరం చేయలేవు.

26 జులై 2023..

జమాఅత్ అభ్యర్థనకు వెంటనే స్పందిస్తూ జమఅత్‌ను ముస్లిమేతరులుగా నిర్ణయిస్తూ చేసిన తీర్మాణం రాజ్యాంగ మరియు చట్ట విరుద్ధ చర్యగా ప్రకటించిన భారతదేశపు మైనారిటి సంక్షేమ మంత్రిత్వ శాఖకు అహ్మదియ్య ముస్లిం జమాఅత్ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నది.

భారతదేశంలోని ఒక రాష్ట్రానికి చెందిన వక్ఫ్ బోర్డు ఒక ముస్లిం వర్గపు ఫత్వాను ఆధారము చేసుకొని అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను ముస్లిమేతరులుగా ప్రకటించింది. ఈ ప్రకటనపై స్పందిస్తూ కేంద్ర మైనారిటి సంక్షేమ మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకుంది. అహ్మదీయులకు వ్యతిరేకముగా తీసుకున్న ఈ నిర్ణయం రాజ్యంగ మరియు చట్ట విరుద్ధమని ప్రకటించింది. ఇందుకు అహ్మదియ్య ముస్లిం జమాఅత్ కేంద్ర మైనారిటి సంక్షేమ మంత్రిత్వ శాఖకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నది.

మన భారత దేశం ఒక ప్రజాస్వామ్య దేశం. విభిన్న మతాల, విభిన్న కులాల ప్రజలు పరస్పరం ప్రేమానురాగాలతో, సోదరభావంతో కలిసి మెలిసి జీవనం కొనసాగించడం దేశానికి ఉన్న ప్రత్యేకత. భారత రాజ్యంగం ప్రకారం ఒక వ్యక్తి తనకు నచ్చిన మతాన్ని ఎంచుకునే పూర్తి హక్కును కల్గియున్నాడు. అయినా కూడ కొన్ని ముస్లిం వర్గాలు, వక్ఫ్ బోర్డులు అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌కు ఉన్నటు వంటి ధార్మిక హక్కులను హరించి వేయుటకు ప్రయత్నిస్తున్నాయి.

శాంతి సామర్యములతో కూడిన ఈ భారతదేశంలో అల్లరులు ,అలజడులు సృష్టిస్తూ, అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌కు వ్యతిరేకముగా ప్రజలలో విధ్వేషాలను రేకిత్తించడం, ప్రజలను రేచ్చగొట్టటకు ప్రయత్నించడంగా ఇట్టి చర్యలను చూడవచ్చును.

ఖుర్ఆన్ మజీద్ బోధనల ద్వారా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాల ద్వారా, ఖులఫాయే రాషిదీన్‌ల కాలంలో కొనసాగిన నడవడికల ద్వారా ఖచ్చితముగా నిరూపించబడిన వివరణలనే అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఒక ముస్లిం యొక్క పరిభాషగా భావిస్తుంది.

ఇస్లాం స్థాపకులైన హజ్రత్ ముహ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు.

“ఇస్లాం అనగా లా ఇలాహా ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహ్ అని సాక్ష్యామివ్వడం, మరియు నమాజ్‌లను సల్పడం, జకాత్ చెల్లించడం, రమజాన్ మాసంలో ఉపవాసాలను పాటించడం, ప్రయాణ స్థోమత ఉన్నచో బైతుల్లాహ్ యొక్క హజ్ చేయడం.”

(సహి ముస్లిం, కితాబుల్ ఈమాన్, బాబ్ బయానుల్ ఈమాన్ వల్ ఇస్లాం. )

ఇస్లాం యొక్క ఈ ప్రాథమిక సూత్రాలను అహ్మదియ్య ముస్లిం జమాఅత్ మనస్ఫూర్తిగా ఆచరిస్తుంది, పాటిస్తుంది. ఈ జమాఅత్ శాంతి సామరస్యతలను పెంపొందిస్తూ, దేశ చట్టాలకు అనుగుణంగా నడుచుకొనునట్టి జమాఅత్. పైగా సాంఘీక సంక్షేమ, మానవసేవా కార్యక్రమాల నిర్వహాణలతో పాటు శాంతి సామరస్యతలకు పాటుపడడం వలన దేశంలో ఈ జమాఅత్ ప్రఖ్యాతను గాంచినది.

అదే విధముగా కొందరు మౌల్వీలు అహ్మదీయులను గూర్చి “వీరు ఇస్లాం స్థాపకులైన హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించరు, వీరి కలిమా వేరు” అని దుష్ప్రచారాలు చేస్తున్నారు. ఇవన్నియు కల్పితాలు, అసత్యాలు. అహ్మదియ్య ముస్లిం జమాఅత్ మనస్ఫూర్తిగా ఇస్లాం స్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ ముసఫ్తా సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్‌గా విశ్వసిస్తుందని, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవ మర్యాదల కోసం అన్ని రకాల త్యాగాలకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉంటుందని, తమ కలిమా కూడ “లా ఇలాహా ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహు” యే అని, అంతేగాకా ఖుర్ఆన్ కరీం సంపూర్ణ దైవ గ్రంథముగా, చివరి ధర్మశాస్త్రముగా విశ్వసించుతుందని, అహ్మదీయులందరు మనస్ఫూర్తిగా ఇస్లాం ప్రాథమిక సూత్రాలను తూచ తప్పకుండా పాటిస్తారని, మత సాంప్రదాయాలను నిండు మనస్సుతో ఆచరిస్తారు” అని ఇందు మూలముగా తెలియజేస్తుంది.

పైగా భారత ప్రభుత్వం 2011 నాటి జనాభా లెక్కలలో అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను ఒక ముస్లిం వర్గంగా పరిగణించింది.

అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను ముస్లిమేతరులు అని ప్రకటించే హక్కు ఎవరికి కూడ లేదు. ఇలాంటి ప్రకటనలను చట్ట విరుద్ధ మరియు అధర్మ చర్యలుగా పేర్కొనవచ్చును. జమాఅత్ సభ్యులను సామాజిక పరంగా బహిష్కరించాలని రెచ్చగొట్టడం దేశ ప్రజల ఐక్యతను దెబ్బతీయడంగా, దేశ శాంతి భద్రతలకు భంగం కల్గించడంగా భావించవచ్చును.

అహ్మదీయులను సామాజికపరంగా బహిష్కరించాలని బహిరంగముగా చేపట్టే ప్రెస్ రిలీజ్‌లను దేశంలో విద్వేశాలను రెచ్చగొడుతూ, అల్లరులు, అలజడులను సృష్టిస్తూ భారతీయుల సామరస్యతను దెబ్బతీయు చర్యలుగా చూడవచ్చును. అందుకే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడకుండా ఉండడం కోసం ప్రభుత్వం వెంటనే వారిపై చర్యలు తీసుకున్నది. ఇందుకు అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ప్రభుత్వానికి మరొక్కసారి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెల్పుతుంది.

ఇట్లు

కే తారీఖ్ అహ్మద్.

(ఇంచార్జ్ ప్రెస్ & మీడియా అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఇండియా)

---

“నేడు ధర్మ సేవకుల పక్షము సదా అందుబాటులో యుండుననే ఆశ, దుఆతో హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహ్ నూతన సమర్పణ అను పథకమును ప్రారంభించిరి. ఈ నీటి ప్రవాహము ఎన్నటికి ఆగదు. జమాఅత్ లిటరేచర్ అనువాదకులు కూడ ఎల్లప్పుడు అందుబాటులో యుందురు. ప్రచారము, శిక్షణ కార్యమును చేయువారు కూడ పెద్ద సంఖ్యలో అందుబాటులో యుందురు. తల్లిదండ్రులు తమ పిల్లలను సమర్పించిన తరువాత తమ కర్తవ్యము ముగిసినదని భావించకూడదను విషయమును సదా గుర్తుంచుకొనుము. పిల్లలను నూతన సమర్పితులలో సమిర్పంచు స్ఫూర్తి నిస్సందేహంగా ప్రశంసించదగ్గదే. కాని ఈ పిల్లలను సమర్పించిన తరువాత తల్లిదండ్రులిద్దరి బాధ్యతలు మరింత పెరుగును. ప్రపంచమును వినాశనము నుండి రక్షించు ప్రత్యేక ఉద్ధేశము కొరకు సిద్ధము చేయవలెను. ఈ సన్నద్ధత కొరకు అందరికంటే ముందు తల్లిదండ్రులు ప్రయత్నించవలెను. తమ సమయము కేటాయించి తమ ఉదాహరణలను స్థాపించి పిల్లలను మొట్టమొదటగా అల్లాహ్ తఆలాతో జోడించవలెను. పిల్లలకు జమాఅత్ వ్యవస్థ ప్రాధాన్యత, అందుకు త్యాగము కొరకు సిద్ధమై బాల్యము నుండే మరో ఆలోచన వారికి రాకుండా శిక్షణ ఇవ్వవలెను. కొంచెం తెలివి వచ్చిన తరువాత పిల్లలు జమాఅత్ కార్యక్రమములలో పాల్గొనవలెను. అప్పుడు మేము కేవలం ధర్మ సేవ కొరకు తమను తాము సమర్పించాలను ఆలోచన మాత్రమే పిల్లల హృయదాల్లో పాతుకుపోవలెను.

ఆరంభము నుండే తల్లిదండ్రుల శిక్షణ వలన పిల్లల మనసులో నేను వఖ్ఫె నౌ, నాకున్నదంతయు జమాఅత్‌దే నను ఆలోచన కలిగినప్పుడే సరియైన సమర్పణ స్ఫూర్తితో పిల్లలు పని చేయగలరు. తమ పిల్లలను వఖ్ఫె నౌలో పంపిన తల్లిదండ్రులు ఈ కానుకను అలంకరించుటకు ప్రయత్నించుచున్నారా లేదా అని పరిశీలించుకోవలెను. ఎంత వరకు అందముగా తయారు చేసి అందించుటకు శ్రద్ధ వహించుచున్నారు. అన్నిటికంటే ముందు ప్రతి వఖ్ఫె నౌ అమ్మాయిలో పుట్టించవలసిన విషయము ఈ సూక్తిలో గలదు. అనగా ఆమె తల్లి ఆమె పుట్టకముందే ఒక గొప్ప ఉద్దేశము కొరకు అందించుటకు హృదయములో కోరెను. ఆ కోరికను పూర్తి చేయుటకు ఎంతో సాదరంగా ప్రార్థన కూడ చేసెను. కనుక ఆమ్మాయి వారి కోరిక, ప్రార్థనను గౌరవించుచు తనకు తాను అల్లాహ్ తఆలాకు అంకితమగు అర్హత పొందుటకు కృషి చేయవలెను. తమ మాటను, ఆచరణను అల్లాహ్ తఆలా ప్రీతి ప్రకారము చేయుటకు శ్రద్ధ వహించినప్పుడే ఇది సాధ్యమగును. రెండవది ఏమనగా మీపై తల్లిదండ్రుల ఉపకారము వలన అల్లాహ్ తఆలా వారిని కరుణించాలని ప్రార్థన చేయవలెను. మీ శిక్షణ గురించి వారి తరపున పడిన ప్రతి అడుగునకు మీ హృదయంలో ప్రాముఖ్యత యుండవలెను. (11వ పేజిలో)

# జుమా ప్రసంగము

లా ఇలాహా ఇల్లల్లాహు అనగా అల్లాహ్ తప్ప మరే ఆరాధ్యదైవం లేదు అనేది దేవుని ఏకత్వం నకు పునాది వంటింది.

ఎవరైనా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రసన్నతను పొందడం కోసం లా ఇలాహా ఇల్లల్లాహు అని ప్రకటిస్తూ, అతని ముందు మోకరిల్లుతూ, తమ ఏకాగ్రతను అల్లాహ్ తాలాకే ప్రత్యేకిస్తూ మానవుడు లా ఇలాహా ఇల్లల్లాహు అని ప్రకటించినప్పుడు , అట్టి మానవుడు అల్లాహ్ అనుగ్రహాలకు వారసుడవు తాడు. మరియు ఆ౦ హ జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా, అల్లాహ్ వారి కోసం అగ్నిని నిషేధిస్తాడు.

నేటి కాలపు ఇమాంను మరియు ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యదాసున్ని విశ్వసించు భాగ్యమును అల్లాహ్ మనకు కల్పించినందుకు అహ్మదీయులమైన మనం ఎంతో అదృష్టవంతులము. వారు ఇస్లామీయ బోధనలను ఎంతో వివరణాత్మకముగా, అర్థవంతముగా, వివేకవంతముగా మనకు నేర్పించారు.

"సహాయం కోరే విషయానికొస్తే, వాస్తవానికి, సహాయం కోసం వేడుకోవడానికి అర్హుడు అల్లాహ్ మాత్రమే అని గుర్తుంచుకోవాలి. సహాయం కోసం వెతకడానికి లేదా సహాయం అందించే హక్కు సర్వశక్తిమంతుడైన అల్లాకు మాత్రమే ఉంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నుండి మాత్రమే సహాయం కోరాలి. ఈ హక్కు ఎవరికీ లేదు లేదా అధికారం లేదు.) ఈ విషయాన్నే పవిత్ర ఖురాన్ ఇలా తెల్పుతుంది.

ఈ రంజాన్ చివరి పది రోజుల నుండి గరిష్ట ప్రయోజనాన్ని పొందేందుకు మరియు లైలతుల్ ఖద్ర్‌ను నిజంగా పొందాలంటే, మనం కలిమా: ? లా ఇలాహా ఇల్లల్లాహు ముహమ్మదు రసూలుల్లాహ్ ను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా మన హృదయాలు మరియు మనస్సుల లోతులలో నుండి ప్రతిధ్వనించేలా చూడాలి.

సర్వశక్తిమంతుడైన అల్లా మానవాళికి తన దయ మరియు దీవెనలు ప్రసాదించుగాక!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 14 ఏప్రిల్ 2023 ( 14 షహాదత్ 1402)మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

లా ఇలాహా ఇల్లల్లాహు అనగా అల్లాహ్ తప్ప మరే ఆరాధ్యదైవం లేదు అనేది దేవుని ఏకత్వం నకు పునాది వంటింది.

ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పేర్కొన్నారు, "అల్లాహ్ యొక్క ప్రసన్నతను పొందేందుకు ఎవరైతే లాఇలాహా ఇల్లల్లాహు అని ప్రకటిస్తారో వారిపై అల్లాహ్ తాలా అగ్నిని నిషేధించాడు." (సహీహ్ అల్-బుఖారీ, కితాబ్-ఉల్-సలాత్, హదీస్ 425)

కాబట్టి, ఎవరైనా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రసన్నతను పొందడం కోసం లా ఇలాహా ఇల్లల్లాహు అని ప్రకటిస్తూ, అతని ముందు మోకరిల్లుతూ, తమ ఏకాగ్రతను అల్లాహ్ తాలాకే ప్రత్యేకిస్తూ మానవుడు లా ఇలాహా ఇల్లల్లాహు అని ప్రకటించినప్పుడు , అట్టి మానవుడు అల్లాహ్ అనుగ్రహాలకు వారసుడవు తాడు. మరియు ఆ౦ హ జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా, అల్లాహ్ వారి కోసం అగ్నిని నిషేధిస్తాడు. (సహీహ్ అల్-బుఖారీ, కితాబ్ అల్-రిఖాక్, హదీస్ 6423)

మరొక సందర్భంలో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "అలాంటి వారిపై నరకాగ్నిని నిషేధిస్తాడని" మరోసారి ప్రస్తావించారు. ప్రవక్తలందరు బోధించిన బోధనలు కూడ ఇవే. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మ రొక సందర్భములో ఈ విధముగా తెలిపారు. "నేను మరియు నాకు ముందున్న ప్రవక్తలు చెప్పిన అత్యంత గొప్ప పదం, లా ఇలాహా ఇల్లల్లాహు వహ్దహు లా షరీక లహు (మౌతా ఇమామ్ మాలిక్, కితాబ్-ఉల్-సలాత్, హదీథ్ నం. 501, మక్తబతుల్ బుష్రా, కరాచీ).

మొత్తానికి ప్రవక్తలందరి బోధన ఇది. అయితే, ప్రవక్తలు ఈ బోధనలను అందించిన జాతుల వారు ఉద్దేశపూర్వకంగా లేదా ఇతరత్రా కారణాల వలన ఆయా బోధనలను మరచిపోయి, భగవంతునితో భాగస్వాములను చేసే మార్గంను ఎంచుకున్నారు. ఇది విచారకరం. వారు తమ నిజమైన బోధనలను మరచిపోయారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మనల్నిఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజంలో చేరిపించి, అన్యారాధనను పూర్తిగా నిర్మూలించే పరిపూర్ణ బోధనను మనకు ప్రసాదించాడు మరియు ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన అద్వైతము పాఠములను నేర్పించి మనకు ఈ ఇహ పరలోకములనును చక్కదిద్దుకొను భాగ్యమును కల్పించినందుకు మనం ఎంతో అదృష్టవంతులం.

కాబట్టి, ఇప్పుడు ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన బోధనలను అనుసరించి, సర్వశక్తిమంతుడైన దేవుని ఏకత్వాన్ని చిత్తశుద్ధితో ప్రకటింపజేసే వారు మాత్రమే, అల్లాహ్ యొక్క కృపకు పాత్రులు అవుతారు మరియు ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మధ్యవర్తిత్వ భాగ్యాన్ని పొందుతారు. ఈ విషయాన్ని సంబంధించి, ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహివ సల్లం ఒక కథనంలో ప్రజలందరిలో ఎక్కువగా ఎవరైతే మనస్పూర్తిగా లేదా స్వచ్ఛమైన మనస్సుతో లా ఇలాహా ఇల్లల్లాహు అని ప్రకటిస్తారో వారే ప్రళయదినమున నా మధ్యవర్తిత్వానికి అర్హుడు అవుతారు అని తెల్పినట్లు గలదు' (సహీహ్ అల్-బుఖారీ, కితాబ్-ఉల్-ఇల్మ్, హదీథ్ 99)

కావున ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మధ్యవర్తిత్వం నుండి నిజంగా పాలుపంచుకునే వ్యక్తి మనస్పూర్తిగా లా ఇలాహా ఇల్లల్లాహు అని ప్రకటించవలెను. ఈ ప్రకటనలో ఎలాంటి కల్మషం ఉండకూడదు. అప్పుడే హుజూర్ (స) మధ్యవర్తిత్వం చేయుదురు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అంతిమ మరియు సంపూర్ణ ప్రవక్త అయినందున అల్లాహు తాలా హుజూర్ (స)కు మధ్యవర్తిత్వం వహించు అవకాశంను కల్పించాడు. కావున అల్లాహ్ తాలా ఆదేశానుసారమే హుజూర్ (స)ను విశ్వసించడం కూడ తప్పనిసరి. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ అత్యున్నత స్థానమును గూర్చి స్వయముగా హుజూర్ (స) ఇలా తెలిపారు. ఎవరైతే స్వచ్ఛమైన మనస్సుతో లా ఇలాహా ఇల్లల్లాహుతో పాటు ముహమ్మదు రసూలుల్లాహ్ అని ప్రకటిస్తారో వారిపై అల్లాహ్ తాలా అగ్నిని నిషేదిస్తాడు.(సహీహ్ అల్-బుఖారీ, కితాబ్-ఉల్-ఇల్మ్, హదీసు 128) ఒక కథనంలో కేవలంలో లా ఇలాహా ఇల్లల్లాహు అని మాత్రమే ఉండగా మరొక కథనంలో మాత్రం లా ఇలాహా ఇల్లల్లాహు ముహమ్మదు రసూలుల్లాహ్

అని గలదు. కాబట్టి, ఇకపై ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అంతిమ మరియు పరిపూర్ణమైన ప్రవక్త అని అంగీకరించకుండా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఏకత్వాన్నికి సాక్ష్యమివ్వడం మరియు ప్రకటించడం అసాధ్యం. హుజూర్ (స) ఒక్కరే తమ సమాజం మొత్తంలో అన్యారాధనను పూర్తిగా నిర్మూలించానని ప్రకటించారు. ఎవరైన అన్యారాధనకు చెందిన ఏ చిన్న చర్యకు పాల్పడినా కూడ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స)వారి పట్ల తమ విరక్తిని ప్రకటించారు. అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స) అన్ని రకాల అన్యారాధనలను గట్టిగా నిషేధించినప్పటికి రహస్యపరమైన అన్యారాధనలు చేయునట్టి ప్రజలు ముస్లింలలో కూడ జన్మించారు.

నేటి కాలపు ఇమాం మరియు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యదాసున్ని విశ్వసించు భాగ్యమును అల్లాహ్ మనకు కల్పించినందుకు అహ్మదీయులమైన మనం ఎంతో అదృష్టవంతులము. వారు ఇస్లామీయ బోధనలను ఎంతో వివరణాత్మకముగా, అర్థవంతముగా, వివేకవంతముగా మనకు నేర్పించారు. వారు లా ఇలాహా ఇల్లల్లాహు యొక్క వివరణాత్మకమైన అర్థాన్ని తెల్పుతూనే ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అత్యున్నతమైన స్థానమును గూర్చి కూడ మనకు వివరించారు.

కావున ఇప్పుడు నేను ఈ అంశంను ఎంతో అందముగా వివరించునట్టి హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశాలలో కొన్నింటిని మీ ముందు ప్రస్తావించుతాను. కావున మనం కూడ ఈ అంశంవైపు ప్రత్యేక శ్రద్ధను చూపిస్తూ, ఈ అంశపు అంతర్యాన్ని అర్థం చేసుకుంటూ తమను తాము ఆత్మపరిశీలన చేసుకోవలెను.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలం ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా తన ఆదేశం అల్‌యౌమ అక్‌మల్‌తు (మాయిదా: 4) ను ఇలా వివరించారు. ఇందులో మూడు సంకేతాలు తప్పకుండా ఉండవలెను. " హుజూర్ (అ) సంకేతాలను తెల్పుచున్నారు. అందులో ఒకటి అస్‌లుహా సాబితున్ (ఇబ్రాహీం:25) దాని వేర్లు పటిష్టంగా ఉండాలి. రెండవ సంకేతం ఫర్‌ఉహా ఫి స్సమాయి (ఇబ్రాహీం: 25 అనగా దాని కొమ్మలు ఆకాశాన్ని చేరుకోవాలి. మూడవది తూతిఇ ఉకులహా కుల్ల హీనిన్ (ఇబ్రాహీం: 26) అన్ని వేళలలో తాజ ఫలములను ఇవ్వవలెను. కావున ఇస్లాం ఒక్కటే ఈ ప్రామాణికాన్ని పూర్తి స్థాయిలో కల్గియున్నది.

ఏది ఏమైనప్పటికీ, మొదటి సంకేతమైన అస్‌లుహా సాబితున్‌ను విశ్లేషిస్తూ ' హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. ".. మొదటి సంకేతానికి చెందిన విశ్వాసపు నిబంధన అనగా లా ఇలాహా ఇల్లల్లాహు" యే. అనగా అస్‌లుహా సాబితున్‌ను ఒకవేళ నిరూపించదలచినచో అందుకు మొదటి సంకేతం లా ఇలాహ ఇల్లల్లాహుయే. మరల ఇలా తెలిపారు. " ఈ విషయాన్నిపవిత్ర ఖురాన్‌లో ఇంత సుదీర్ఘంగా ప్రస్తావించబడింది, నేను దానికి మద్దతుగా ఇచ్చిన వాదనలన్నీ వ్రాస్తే, చాలా అధ్యాయాలు వ్రాసినా అది పూర్తి కాదు, (దానిపై చాలా పుస్తకాలు వ్రాయవచ్చు) కానీ నేను ఇక్కడ క్రింద, ఉదాహరణ ద్వారా.కొంచెం వ్రాస్తాను.సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పవిత్ర ఖురాన్ యొక్క రెండవ భాగంలో, దాని రెండవ అధ్యాయం, సూరా అల్-బఖరా 2:165లో ఇలా చెప్పాడు:

ఇన్నఫీ ఖల్‌ఖి స్సమావాతి వల్ అర్‌జి వఖ్‌తిలాఫిల్లైయిలి వన్నహారి వల్ ఫుల్‌కిల్లతి తజ్‌రి ఫిల్ బహ్‌రి బిమా యన్‌ఫున్నాస వమా అన్‌జల ల్లాహు మినస్సమాయి మిమ్మాయిన్ ఫఅహాయా బిహిల్ అర్‌జ బఅద మౌతిహా వబస్స ఫీహా మిన్ కుల్లి దాబ్బతిన్ వ్వ తస్‌రీఫి ర్రిహీ వస్సహాబల్ ముసఖ్ఖరి బయిన స్సమాఈ వల్ అర్‌జి లా ఆయాతిన్ లి ఖౌమిన్ యఅఖీలూన (బఖ్రాహ: 165)

అనగా, నిశ్చయంగా, ఆకాశాలను మరియు భూమిని సృష్టించడంలోనూ మరియు రాత్రి మరియు పగలు మారడంలోనూ, మనుషులకు లాభం చేకూర్చే వస్తువులైన సముద్రంలో ప్రయాణించే ఓడలు, ఆకాశం నుండి అల్లాహ్ పంపిన నీరు ఎండిన భూమిని సస్యశామలము చేసి, బహు విధములైన జంతువులను ఆ భూమియందు విస్తరింపజేసి , పవనములను ప్రవహింప జేసిన తీరు, భూమి ఆకాశములకు మధ్యన వ్యాపించిన మేఘములు, అర్థము చేసుకొను జాతికి (నిజమునకు అల్లాహ్ ) సంకేతములే.

మరల ఇలా తెలిపారు. మహిమాన్విత ప్రభువైన అల్లాహ్ ఈ సూక్తిలో తన ఈ విశ్వాస సూత్రానికి అనుకూలంగా సృష్టి ధర్మంతో ఎలా వాదించాడో చూడండి " అనగా లా ఇలాహా ఇల్లల్లాహును నిరూపించాడు, సృష్టి ధర్మం ద్వారా నిరూపించాడు. " అనగా భూమ్యాకాశములో ఉన్నటు వంటి తన సృష్టి వస్తువులతో, వాటిని చూడగానే ఈ సూక్తి ఆకాంక్ష మేరకు నిస్సందేహముగా ఈ సృష్టికి ఒక కర్త అనాధిగా ఉన్నాడని, అతడు సంపూర్ణుడని వహ్‌దహు లాషరీక్ మరియు తన ఆలోచనల ప్రకారం సృష్టించగల వాడని, తన ప్రవక్తలను ఈ ప్రపంచానికి పంపువాడని ఎంతో స్పష్టముగా అర్థమవుతుంది.

దీనికి కారణం ఏమిటంటే, సర్వశక్తిమంతుడైన భగవంతుని యొక్క ఈ సృష్టి మరియు మన కళ్ళ ముందు మనం చూస్తున్న ఈ విశ్వ వ్యవస్థ, ఈ ప్రపంచం తనంతట తానుగా ఆవిర్భవించలేదని, కానీ దానికి ఒక మూలకర్త మరియు ఒక సృష్టికర్త తప్పనిసరిగా ఈ లక్షణాలను కలిగి ఉన్నాడని - అతను దయగలవాడు మరియు కృపాశీలుడు మరియు సర్వశక్తిమంతుడు మరియు ఏ భాగస్వామి లేనివాడు, మరియు శాశ్వతమైన మరియు అతడు సంకల్ప నియంత్రకుడు మరియు అన్ని పరిపూర్ణ లక్షణాలను కలిగి ఉన్నవాడని మరియు తన దైవవాణిని అవతరింపజేయువాడై ఉండాలని స్పష్టంగా చెబుతుంది.

(జాంగ్-ఎ-ముకద్దాస్ రూహాని ఖజాయిన్ సంపుటి 6 పేజీలు 123-125)

కాబట్టి, లా ఇలాహా ఇల్లల్లాహు అనే ప్రకటన ఒకరి హృదయంలో ఒకే దేవుని ఆలోచనను కలిగించడమే కాకుండా, మన ప్రభువు ఒక్కడే, ఆయన అనాధి నుండి ఉనికిలో ఉన్నవాడు మరియు శాశ్వతమైనవాడు, అతను ప్రతిదానికి సృష్టికర్త మరియు అతని అనుమతితోనే విశ్వం మొత్తం సక్రమముగా నడుస్తుంది. మన అవసరాలన్నింటికీ మనం అతని ముందే మోకరిల్లాలి అనే ఆలోచనను సుస్థిరం చేస్తుంది. ఒక వ్యక్తి తమలో ఈ స్థాయి విశ్వాసాన్ని పెంపొందించుకున్నప్పుడు, ఇది విగ్రహారాధన నుండి విముక్తి పొందిన పరిపూర్ణ విశ్వాసం అని పిలువబడుతుంది. ఈ విశ్వాసంను గూర్చియే ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఒకరు స్వచ్ఛముగా లా ఇలాహా ఇల్లల్లాహు ను విశ్వసించినచో అటువంటి వ్యక్తికి నరకం యొక్క అగ్ని నిషేధించబడుతుంది.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు.

"సహాయం కోరే విషయానికొస్తే, వాస్తవానికి, సహాయం కోసం వేడుకోవడానికి అర్హుడు అల్లాహ్ మాత్రమే అని గుర్తుంచుకోవాలి. సహాయం కోసం వెతకడానికి లేదా సహాయం అందించే హక్కు సర్వశక్తిమంతుడైన అల్లాకు మాత్రమే ఉంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ నుండి మాత్రమే సహాయం కోరాలి. ఈ హక్కు ఎవరికీ లేదు లేదా అధికారం లేదు.) ఈ విషయాన్నే పవిత్ర ఖురాన్ ఇలా తెల్పుతుంది. అనగా ఇయ్యాక నఅబుదూ వ ఇయ్యాక నస్తయీన్. ముందుగా అల్లాహ్ తాలా తన సుగుణాలైన రబ్, రహ్మాన్, రహీం, మాలిక్ యౌమిద్దీన్‌లను ప్రస్తావించిన తరువాత ఇ య్యాక నఅబుదూ వ ఇచ్చాక నస్తయీన్ అని నేర్పించాడు. అనగా నిన్నే ఆరాధిస్తాము, మరియు నీ సహాయమునే అర్థిస్తాము. " ప్రార్థనలు చేయుటకు కావలసిన సహాయాన్ని కూడ మేము నీ నుండే అర్థిస్తాము. నీ సహాయం లేకుండా మేము ప్రార్థనలు కూడ సరిగా చేయలేము. ' దీని ద్వారా తెలిమునదేమనా సహాయం కోసం వేడుకునే హక్కు సర్వోన్నతుడైన అల్లాహ్‌కే చెందుతుంది. మానవుడుగాని, జంతువు గాని, పక్షి గాని, ఆకాశంలోని లేదా భూమిపై ఉన్నమరే వ్యక్తికి ఈ హక్కు లేదు.కాని పాక్షిక కోణంలో, దేవుని ప్రతిబింబాలుగా, ఉన్న సాధువులకు మరియు దేవుని పవిత్ర పురుషులకు ఇవ్వబడింది. '' అల్లాహ్ అనుమతితతో వీరి దుఆల ఫలితముగా సహాయం లభిస్తుంది. మరల ఇలా తెలిపారు. "మనం మన స్వంత ఇష్టానుసారం విషయాలను కనిపెట్టకూడదు, కేవలం మనం అల్లాహ్ యొక్క ఆజ్ఞలు మరియు అల్లాహ్ యొక్క సందేశహరుల బోధనల పరిదులలోనే ఉండాలి - ఇది సరైన మార్గం (అస్-సిరత్ అల్-ముస్తకీమ్). మరియు ఈ విషయం అనగా లా ఇలాహా ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహ్ ద్వారా కూడ స్పష్టముగా అర్థమవుతుంది. ఈ కలిమ యొక్క ప్రథమ భాగంలో మానవుని ప్రియుడు, ఆరాధ్యదైవం, అభీష్టం అన్ని అల్లాహ్‌యే కావలెను అని, ద్వితియ భాగంలో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వంను వాస్తవ పద్దతిలో బహిర్గతం చేయవలెనని తెల్పడమైనది. (మాల్ఫూజాత్ సంపుటి 2, పేజీలు. 53-54 ఎడిషన్ 1984)

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. ""మనిషి పుట్టినప్పటి నుండి, మరియు అతను ప్రపంచం నుండి అదృశ్యమయ్యే వరకు, దైవిక చట్టం ఏమిటనగా, మానవుడు ఎల్లప్పుడు దైవ ఏకత్వాన్ని బలపరుస్తుంటాడు.

అల్లాహ్ పంపిన ప్రవక్తలందరి లక్ష్యం మానవుని మరియు ఇతర జీవుల ఆరాధనను నిర్మూలించి, ప్రపంచంలో భగవంతుని ఆరాధనను స్థాపించడం. వారి కర్తవ్యం లా ఇలాహా ఇల్లల్లాహు అనే కలిమ ఆకాశంలో ప్రకాశిస్తున్నట్లు భూమిలో ప్రకాశింపజేయడం ఈ కలిమను అందరి కంటె గొప్పగా ప్రకాశింపజేసి, పూర్వీకుల

తప్పులను ఎత్తి చూపిన వారే అందరి కంటే గొప్పవారు. అనగా అసత్య ఆరాధకుల బలహీనతలను బహిర్గతం చేయడం. " విజ్ఞానం మరియు వివేకం ఆధారంగా వారి ప్రాముఖ్యతను నిరూపించాలి. వీటన్నింటిని నిరూపించిన తర్వాత, అతను తన నిర్ణయాత్మక విజయానికి చిహ్నంగా లా ఇలాహా ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహ్‌ను బహుకరించాడు. అతడు కేవలం నిరాధారముతో లా ఇలాహా ఇల్లలల్లాహు అని పలుకకుండా ముందుగా నిరూపించి, అసత్యానికి చెందిన అసత్యాన్ని నిరూపించి, ఆపై " చూడండి! అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్యదైవం లేదు, అతడే మీ శత్రులను, మీ గర్వాన్ని నాశనం చేశాడు అనే విషయాన్ని ప్రజలలో సుస్థిర పరిచాడు. కావున ఈ ఆధారితమైన విషయాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవడం కోసం అతడు ఈ శుభప్రదమైన కలిమను అనగా లా ఇలాహా ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహ్ ను నేర్పించాడు.

(మసీహ్ హిందుస్తాన్ మే, రూహానీ ఖజాయిన్ సంపుటి 15, పుట 65)

మక్కా ను జయించిన రోజు వేలాది మంది విగ్రహారాధకులు లా ఇలాహా ఇల్లల్లాహు యొక్క వైభవాన్ని చూశారు.

ఇంకా నీపై లా ఇలాహా ఇల్లల్లాహు యొక్క వాస్తవం బహిర్గతం కాలేదా? అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూ సుఫ్యాన్ అడిగినప్పుడు " అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్యుడు లేదని, ఒక ఉన్నచో మాకు తప్పకుండా సహాయం చేసేవాడని, అంతేగాకుండా మేము ప్రతి రోజు ఆరాధిస్తున్న ఈ 360 విగ్రహాలు తప్పకుండా మాకు సహాయంగా నిలిచేవని " సమాధానం ఇచ్చాడు. (అల్-సిరాహ్ తుల్-నబవియ్యా లి ఇబ్న్ హిషామ్, పేజీ 739, దార్-ఉల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్‌రూత్ 2001), (సహీహ్ అల్-బుఖారీ, కితాబ్ అల్-మజలిమ్, హదీత్ 2478)

ఒక ప్రత్యర్థికి ప్రత్యుత్తరం వ్రాస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇలా అన్నారు: " మీరు చెప్పినది నిజమే. ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం యొక్క బోధన అనగా లా ఇలాహా ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహ్‌ను పలకడం ద్వారా పాపాలు తొలగిపోతాయి.ఇది పూర్తిగా సరైనది మరియు నిజం. " మీరు చెప్పినట్లుగా పాపాలు తొలిగిపోతాయి ఇది వాస్తవమే, పైగా నిజం కూడ. " కేవలం అల్లాహ్ ఒక్కడే అని అతనికి సాటి ఎవరు లేరని, ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంను ఆ సర్వశక్తివంతుడైన అల్లాహ్ పంపించాడని విశ్వసించినచో, ఈ కలిమ ప్రకటనను ధృవీకరిస్తూనే మరణిస్తే, నిస్సందేహంగా అతడు మోక్షాన్ని పొందుతాడన్నది వాస్తవం. అంతేగాని ఆకాశం క్రింద మరొకరి కోసం ఆత్మహత్య చేసుకుంటే మోక్షం లేదు , ఏ మాత్రం మోక్షం లభించదు. ఒకరు మరణించడం వలన మోక్షంను పొందలేరు, మరొకరు నీ కోసం మరణించడం వలన కూడ వారు మోక్షాన్ని పొందలేరు. కాని కలిమ కోసం మరణించేవారు తప్పకుండా మోక్షాన్ని పొందుతారు. మరల ఇలా తెలిపారు. కలిమ వలన మోక్షం లభించదని ఆలోచించే వారి కంటే పెద్ద పిచ్చివాడు ఎవడు ఉంటాడు. (వారు కలిమా నుండి మోక్షాన్ని పొందలేరని) ఆలోచించే వ్యక్తి కంటే ఎక్కువ పిచ్చిగా ఉండలేరు. కానీ భగవంతుడు ఒక్కడే అతనికి సాటి ఎవ్వరు లేరని విశ్వసించడం, ఈ విషయాన్ని శ్రద్ధతో ఆలోచించాలి. అర్థం చేసుకోవాలి. అందేగాని కేవలం నోటితో ప్రకటించడం, నామమాత్రముగా పలుకడం సరిపోదు. కానీ భగవంతుడిని సాటి లేరని విశ్వసించడం. పైగా అతడు ఎంతటి దయగలవాడనగా ఈ ప్రపంచాన్ని అంధాకారం నుండి బయటికి తీసుకరావడం కోసం ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం అనే పేరుగల మహోన్నత ప్రవక్తను అవతరింపజేశాడు. ఇది ఎంతటి బలమైన సిద్ధాంతం అనగా ఈ సిద్ధాంతాన్ని విశ్వసించినచో ఆత్మయొక్క అంధాకారములన్నియు మరియు మనోవాంచనలన్నియు దూరమై, వాటి స్థానంలో దైవత్వం సుస్థిరపడుతుంది. చివరికి దైవత్వపు ఉత్సాహం బలంగా మనస్సునిండా వ్యాపిస్తుంది. ఫలితముగా ఈ ప్రపంచంలోనే స్వర్గపు జీవితం ప్రారంభమవుతుంది. "

లా ఇలాహా ఇల్లల్లాహు యొక్క వాస్తవ అర్థమేమటి? ముహమ్మద్ రసూలుల్లాహ్ యొక్క వాస్తవ అర్థమేమిటి? అని తెలుసుకున్నప్పుడే ఈ ప్రపంచంలోనే స్వర్గపు జీవితం ప్రారంభమవుతుంది.

మరల ఇలా తెలిపారు. " కాంతి ప్రజ్వరిల్లినప్పుడు అంధాకారం కనుమరుగు అవడాన్ని మీరు చూస్తూనే ఉంటారు. కావున అదే విధముగా లా ఇలాహా ఇల్లల్లాహు యొక్క తేజస్సు మనస్సుపై పడినప్పుడు మనస్సుయొక్క అంధాకారములు, వాటి ఆలోచనలు అన్నియు అంతమైపోతాయి. " నశనమైపోతాయి. "పాపము యొక్క వాస్తవికత ఏమిటనగా, అహం యొక్క కోరికలలో అల్లకల్లోలం ఏర్పడడం. వాటి వలన మనోభావాలు ఉప్పొంగి, ఉద్రిక్తలకు దారితీయడం. వాటికి అనుగుణముగా నడుచుకునే వ్యక్తినే పాపాత్ముడు అని అంటారు. అదే విధముగా లా ఇలాహా ఇల్లల్లాహు యొక్క అర్థాన్ని అరబ్ కు చెందిన అత్యంత ప్రామాణికమైన నిఘంటువులో చూసినచో తెలుయునదేమనగా " నింఘటువులో ఆ పదానికి ఉన్న అనేక అర్థాలు ఇలా గలవు. " అవి లా మత్‌లూబ లీ వలా మహ్‌బూబ లీ, వలా మఅబూదలీ వలా ముతాఅ లీ ఇలల్లాహు అనగా అల్లాహ్ కాకుండా నాకు మరొక సహాయకుడు లేడు, ప్రియుడు లేడు, ఆరాధ్యుడు లేడు, ఆకాంక్ష లేదు. " (నూరుల్ ఖుర్‌ఆన్ సంఖ్య 2, రూహానీ ఖజాయిన్ సంపుటి 9, పుట 418-419)ఈ పరిస్థితి ఒక వ్యక్తిలో అభివృద్ధి చెందినప్పుడు, వాస్తవానికి, ఈ జీవితం స్వర్గంగా మారుతుంది మరియు వారి క్షమాపణ యొక్క మార్గాలు ఈ జీవితకాలంలో వ్యక్తమవుతాయి.

మరల లా ఇలాహా ఇల్లల్లాహు ను వివరిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. "వాస్తవానికి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అనేక ఆజ్ఞలను నిర్దేశించాడు. వాటిలో కొన్నింటిని ప్రతి ఒక్కరూ నెరవేర్చలేరు. ఉదాహరణకు హజ్. ఈ ఆదేశాన్ని స్తోమత గలవారే నెరవేర్చగలరు. (ప్రతి ఒక్క వ్యక్తిపై హజ్ తప్పనిసరి కాదు.) అప్పుడు, దారి పొడవునా భద్రత ఉండటం కూడా హజ్ కోసం ఒక అవసరం. అదేవిధంగా, ఒక వ్యక్తి తన కుటుంబంలో లేనప్పుడు వారికి అవసరమైన సదుపాయాలను కలిగి ఉండేలా చూసుకోవాలి. (వెనుక ఉన్న వారి కుటుంబ సభ్యులకు ఆహారం మరియు పానీయాలు మొదలైనవి ఉండేలా చూసుకోవాలి. అంతేగాని వారిని ఆకలి దప్పికలలో వదిలివేసి వెళ్ళకూడదు. ఈ అవసరాలన్నింటినీ తీర్చగలిగితే, వారు హజ్ చేయవచ్చును. అదే విధముగా జకాత్. జకాత్ కోసం కనీస పరిమితిని చేరుకున్న వ్యక్తులు మాత్రమే జకాత్ చెల్లించగలరు. ( ఎవరు చెల్లించడానికి అర్హులు అవుతారో అలాంటి వారు మాత్రమే చెల్లించాలి.) అదేవిధంగా, ప్రార్థనలలో కొన్ని సమయాల్లో కొన్ని మార్పులు ఉంటాయి, ఉదాహరణకు, ఒక వ్యక్తి ప్రయాణిస్తున్నప్పుడు లేదా అనారోగ్యంగా ఉంటే, అప్పుడు వారు నమాజ్‌లను కుదించవచ్చును. లేదా నమాజ్‌లను కలపవచ్చును. అయితే, ఎటువంటి మార్పు లేని మరియు ఇస్లామిక్ విశ్వాస ప్రకటన: ఏమిటనగా లా ఇలాహా ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహ్ మాత్రమే.

వాస్తవమేమనగా మిగిలిన అంశాలన్నియు ఈ కలిమ యొక్క ప్రతిరూపాలు.

ప్రార్థనల హక్కులను నెరవేర్చనంత వరకు ఏకేశ్వర ఆరాధన పరిపూర్ణతకు చేరదు. ప్రార్థనలు చేయనిచో ఏకేశ్వర ఆరాధన పరిపూర్ణతకు చెరుకోదు. లా ఇలాహా ఇల్లల్లాహు యొక్క హక్కు నెరవేరదు. " దీని అర్థమేమనగా లా ఇలాహా ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహ్ అని పలికేవారు వాస్తవంగా కూడ అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్యుడు లేడని, మరొక సహాయకుడు లేడని, ఆకాంక్ష లేదని ఆచరణాత్మకముగా నిరూపించినప్పుడే అతని ప్రకటన కూడ సత్యమవుతుంది. " విశ్వాసానికి ఇది నిబంధన. అంతేగాని నోటితో ప్రకటించడం కాదు. లా ఇలాహా ఇల్లల్లాహు అని పలికినప్పుడు తమ ఆచరణలతో అల్లాహ్ తాలా ఆదేశాలను ఆచరించి చూపాలి, అతనినే ఆరాధించాలి. దేవుని హక్కులను , అతని దాసుల హక్కులను చెల్లించి తన విశ్వాసాన్ని నిరూపించుకోవాలి. ఎందుకనగా ఇది అల్లాహ్ యొక్క ఆదేశం. తమ అభిమాని కోసం, దేనినైతే పొందాలని భావిస్తున్నారో దానిని పొందడం కోసం, ఏ ఆకాంక్షను నెరవేర్చుకోవాలని భావిస్తున్నారో దాని కోసం, అల్లాహ్ ఆదేశాలకు అనుగుణముగా నడుచుకోవడం తప్పనిసరి. అప్పుడే మానవుడు లా ఇలాహా ఇల్లల్లాహు యొక్క నిజమైన ప్రకటన కారుడుగా నిలుస్తాడు. అందుకు అనుగుణముగా నడుచుకునేవాడు అవుతాడు. మరల ఇలా తెలిపారు. మానవుడు ఈ స్థితికి చేరుకున్నప్పుడు నిజానికి అతని విశ్వాసం మరియు ఆచరణలు ఈ ప్రకటనను బహిర్గతం చేస్తున్నచో అతడు అల్లాహ్ సన్నిధిలో ఈ ప్రకటన విషయంలో అసత్యుడు కాజాలడు. " ఈ స్థితికి చేరుకున్నచో చాలా గొప్ప విషయం. ఇలాంటి వారు అసత్యులు కారు. " ప్రాపంచిక ఆలోచనలన్నియు అంతరించి పోతాయి. అతని విశ్వాసంలో ఒక అంకిత భావం జనిస్తుంది. " లా ఇలాహా ఇల్లల్లాహు ప్రకటించడం వలన మనోవాంచలన్నియు అంతరించిపోతాయి. కేవలం అల్లాహ్‌యే వారి లక్ష్యం, వారి ఆకాంక్ష, వారి ప్రియుడు అవుతాడు. అప్పుడే వారి నోటి నుండి లా ఇలాహా ఇల్లలాహు అని వెలువడుతుంది. మరియు దాని రెండవ భాగమైన ముహమ్మదు ర్రసూలుల్లాహ్ ఆదర్శంకోసం ఉంటుంది. ఎందుకనగా ఆదర్శం మరియు సాక్ష్యం ద్వారా ప్రతి పని సులువుగా పూర్తి అవుతుంది. ప్రవక్తలు ఆదర్శంను నిలపడం కోసం వస్తారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుగుణాలన్నింటిని సంపూర్ణముగా కల్గియున్న వారు. ఎందుకనగా ప్రవక్తలందరి ఆదర్శములు హుజూర్ (స) లోనే మమేకమై ఉన్నాయి. (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 82-83, ఎడిషన్ 1984)

ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం లా ఇలాహా ఇల్లల్లాహు యొక్క భావాన్ని అర్థం చేసుకున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఆజ్ఞలను సరైన విధానంగా ఆచరిస్తూ, వాటిని వివరిస్తూ, వాటిని విశ్లేషించారు. పైగా లా ఇలాహా ఇల్లల్లాహును పరిపూర్ణం చేసిన పరిపూర్ణ ప్రవక్త కూడ హుజూర్ (స).

మరల మనకు సలహా ఇస్తూ, హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ (అ) ఇలా అన్నారు:

“నామ మాత్రపు బైఅత్ ఎటువంటి ప్రయోజనాన్ని చేకూర్చదు. అటువంటి బైఅత్ నుండి ఏదైనా లాభం పొందడం కష్టం. ఒక వ్యక్తి తన అహాన్ని విడిచిపెట్టి, ఆ వ్యక్తితో స్థిరమైన ప్రేమ మరియు చిత్తశుద్ధితో తనను తాను జోడించుకున్నప్పుడు మాత్రమే నిజంగా ప్రయోజనం పొందుతారు.

తాము బైఅత్ చేసిన వ్యక్తి పట్ల పూర్తి ప్రేమ మరియు చిత్తశుద్ధితో తమను తాము అంకితం చేసుకోవాలి. అప్పుడు మాత్రమే వారి బైఅత్ ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే కపటులు ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నిజమైన సంబంధాన్ని కలిగి ఉండక పోవడం వలన చివరికి, వారు విశ్వాసరహితులుగా ఉండిపోయారు వారు నామమాత్రపు బైఅత్ మాత్రమే చేసారు. వారు స్వచ్ఛమైన ప్రేమ మరియు చిత్తశుద్ధి లేకుండా మిగిలిపోయారు. అందుకే లా ఇలాహా ఇల్లల్లాహు అనే ప్రకటన వారికి ప్రయోజనం కలిగించలేదు. మరల ఇలా తెలిపారు. అందుకే ఈ బంధాలను ఏర్పరచుకోవడం చాలా ముఖ్యం. ఒక అనుచరుడు ఈ సంబంధాలను బలోపేతం చేసుకోకుండా, లేదా ప్రయత్నం చేయడంలో విఫలమైతే, ఆ తరువాత దుఃఖం లేదా విచారం వ్యక్తం చేయడం అసమంజసమవుతుంది. ఒకరు తన ఆధ్యాత్మిక మార్గదర్శితో ప్రేమ మరియు చిత్తశుద్ధితో కూడిన సంబంధాన్ని పెంపొందించుకోవాలి మరియు సాధ్యమైనంత వరకు, చర్య మరియు విశ్వాసం పరంగా ఒకరి స్వభావం యొక్క రంగును ఒకరి యజమానికి సర్దుబాటు చేయాలి. మనిషి యొక్క అంతరంగం అతనికి సుదీర్ఘ జీవితపు ఆశను కల్పిస్తుంది. (వారు ఎక్కువ కాలం జీవిస్తారని మరియు వారు ఇంకా యవ్వనంగా ఉన్నారని ఒకరు అనుకుంటారు) కానీ ఇది మోసం. మనిషి ఎంతకాలం బతుకుతాడో చెప్పలేం. దైవభక్తి మరియు ఆరాధనను అలవర్చుకోవడానికి తొందరపడాలి మరియు ఉదయం నుండి సాయంత్రం వరకు ఒకరి స్థితిని ఆత్మపరిశీలన చేసుకోవాలి (మాల్ఫుజాత్ సంపుటి 1, పేజీలు. 4–5, ఎడిషన్ 1984)

నేను ఏమి చేస్తున్నాను? ఏ స్థాయి మేరకు లా ఇలాహా ఇల్లల్లాహు కు అనుగుణముగా ఆచరిస్తున్నాను? అని చూసూకోవాలని తెల్పుచూ హుజూర్ (అ) ఇలా అన్నారు:

మరొక చోట లా ఇలాహా ఇల్లల్లాహు ను అర్థం చేసుకొని అట్టి కలిమా హక్కును చెల్లించుటకు శ్రద్ధను చూపాలని తెల్పుచూ ఇలా అన్నారు. “

అప్పుడు, లా ఇలాహా ఇల్లల్లాహు అనగా అల్లా తప్ప మరే దేవుడు లేదు మరియు దానికి న్యాయం చేయడానికి మన దృష్టిని ఆకర్షిస్తూ, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు.

“ముస్లింలు నిరాసక్తంగా ఉండాలని (అంటే, కలిమాను పఠించి, సోమరిపోతులుగా మారాలని) సూచించడం నా ఉద్దేశ్యం కాదు. ఇస్లాం ఎవరినీ బద్ధకంగా చేయదు. మీరు వ్యాపారం మరియు ఉద్యోగాలలో కూడా నిమగ్నమై ఉండాలి, కానీ మీరు భగవంతుని కోసం సమయం లేదనడంను నేను అంగీకరించను. (వారు లా ఇలాహా ఇల్లల్లాహు ను పఠిస్తారు. కాని దాని హక్కును నెరవేర్చడం లేదు. వారు ప్రాపంచిక ప్రయత్నాలలో మునిగిపోయారు వారికి సమయమే లభించడం లేదు. వ్యాపారంలో నిమగ్నమయ్యే సమయం వచ్చినప్పుడు, వ్యాపారంలో పాల్గొనండి. కానీ అప్పుడు కూడా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క భయాన్ని మరియు భక్తిని దృష్టిలో ఉంచుకోండి, తద్వారా మీ వ్యాపారాలు కూడా ఒక ఆరాధనగా మారతాయి. ప్రార్థన సమయం వచ్చినప్పుడు, మీ ప్రార్థనను కోల్పోకండి. ప్రతి పరిస్థితిలో, అది ఏదైనా కావచ్చు, మతానికి ప్రాధాన్యత ఇవ్వండి. (తమ విశ్వాసానికి ప్రాధాన్యత ఇవ్వడం అత్యవసరం. అలాగే, ప్రపంచంపై మన విశ్వాసానికి ప్రాధాన్యత ఇస్తామని మనం ప్రతిజ్ఞ చేస్తున్నాము.) కావున ప్రపంచమే మీ లక్ష్యం కాకూడదు.

ప్రపంచ సాధనయే మీ లక్ష్యం కాకూడదు. మీరు కోరుకునే వాస్తవ లక్ష్యం మతం అయి ఉండాలి. ఇది మీ మార్గంగా మారినప్పుడు, సహచరులను చూడండి– అత్యంత కష్ట సమయాల్లో కూడా వారు దేవుణ్ణి విడిచిపెట్టలేదు. యుద్ధ సమయంలో, కత్తి దూసినప్పుడు, దాని గురించి ఆలోచించడం కూడా ఆందోళన చెందేంత ప్రమాదాన్ని ఎదుర్కొంటుంది. అది ఉక్రోషం, ఉపద్రవం ఉద్భవించు సమయం, కానీ ఈ స్థితిలో కూడా, సహచరులు ఎప్పుడూ దేవుని నుండి దూరంగా ఉండలేదు. వారు తమ ప్రార్థనలను కోల్పోలేదు. వాస్తవానికి, వారు ప్రార్థనలో నిమగ్నమై ఉన్నారు. నేడు దురదృష్టకరమైన విషయం ఏమిటంటే, ముస్లింలు అన్ని ఇతర మార్గాల్లో ప్రయత్నాలు చేస్తారు. వారు అనర్గళమైన ప్రసంగాలు చేస్తారు, (వారు కలిమా గురించి మాట్లాడతారు) వారు ముస్లింల పురోగతిని మరింత ముందుకు తీసుకురావడానికి సమావేశాలు నిర్వహిస్తారు, కానీ వారు దేవుని పట్ల చాలా నిర్లక్ష్యంగా ఉన్నారు, వారు పొరపాటున కూడా ఆయన వైపు తిరగరు. ముస్లింల పరిస్థితి ఇలా ఉండగా, వాళ్లంతా ఇంత వస్తు వాదులైతే, తమ ప్రయత్నాలు ఫలిస్తాయనే ఆశ ఎలా ఉంటుంది? (వారు ముస్లింల పేరును తీసుకుంటారు, అయినప్పటికీ వారు ప్రాపంచిక వస్తువులను పొందడం కోసం ప్రయత్నాలన్నీ చేస్తుంటారు. ఇందుకోసం అల్లాహ్ యొక్క మతాన్ని ఉపయోగిస్తుంటారు. )

గుర్తుంచుకోండి! లా ఇలాహా ఇల్లల్లాంహు అనే పదాలు మన హృదయాన్ని మరియు ఆత్మను నింపే వరకు మరియు మన జీవి యొక్క ప్రతి కణము ఇస్లాం ప్రకాశవంతంగా మరియు పాలించబడనంత వరకు, పురోగతి ఎప్పటికీ సాధించబడదు. (మాల్ఫుజాత్, సంపుటి 2, పేజీలు. 158–159 ఎడిషన్ 1984 )

మనం విజయం సాధించాలనుకుంటే, లా ఇలాహా ఇల్లల్లాహు యొక్క సారాన్ని మనం అర్థం చేసుకోవాలి. ప్రాపంచిక నిబంధనల కంటే, మనము సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను మన అంతిమ లక్ష్యం చేసుకోవాలి.

మరల కలిమా తయ్యిబా వాస్తవికతను, దాని అర్థమును వివరిస్తూ, మనం ఏ విధముగా దానిని అర్థం చేసుకోని, ఏ విధముగా మనం నడుచుకోవాలి? అనే విషయాలను తెల్పుచూ మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. “మేము ముస్లింలమని మరియు ఇస్లామిక్ మతాన్ని ప్రకటించుకున్నంత మాత్రాన మీరు సంతోషించకూడదని నేను వివిధ సందర్భాలలో వ్యక్తపరిచాను. ఖురాన్ పఠించే వారికి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కేవలం పదాలతో ఎన్నటికీ సంతోషించడని అదే విధముగా ఒక వ్యక్తి ఆచరణాత్మకంగా వ్యవహరించనంత వరకు సంస్కరణ సాధ్యము కాదని తెలుసు. (మౌఖిక వాదనలు ఎటువంటి ప్రాధాన్యత చేకూరదు.) సాధారణ పదాల ఫలితంగా వ్యక్తిలో ఎటువంటి పుణ్యం కలుగదు అనే వాస్తవం బాగా తెలుసు. ఒక వ్యక్తి యొక్క ఆచరణాత్మక చర్యల స్థితిని సంస్కరించే వరకు ఏమీ సాధించలేము. యూదులలో మౌఖిక వాదనలు తప్ప మరేమీ ఉండని సమయం కూడ వచ్చింది. వారు కేవలం నోటి మాటలకే పరిమితమై ఉన్నారు. నోటితో వారు అనేక అంశాలను గూర్చి మాట్లాడేవారు. కాని మనస్సులో రకరకాల చెడు ఆలోచనలు, విషపూరిత కుట్రలు నిండి ఉండేవి. ఈ కారణం చేతనే అల్లాహ్ తాలా వారిపై అనేక విపత్తులను పంపి, వారికి చాలా కష్టాలను కలిగించాడు, వారిని పందులు మరియు కోతుల మాదిరిగానే అవమానపరిచాడు.” మరల ఇలా తెలిపారు. “‘“ఇది ఆలోచించవలసిన విషయం. వారు తైరాత్ ధర్మశాస్త్రాన్ని విశ్వసించలేదా? వాస్తవానికి, వారు విశ్వసించారు. వారు ప్రవక్తలను కూడా విశ్వసించారు, అయినప్పటికీ, సర్వశక్తిమంతుడైన అల్లా వారి కేవలం మాటలు లేదా వారు తమ విశ్వాసాన్ని వ్యక్తం చేయడం ద్వారా సంతోషించలేదు, అయితే వారి హృదయాలు వారి వాదనలకు

| అహాదీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **“ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు.”** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

| అహాదీస్ బోధనలు | **“ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణవేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను.” అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

అనుగుణంగా లేవు. వారు తమ మాటలతో వాదనలు చేశారు, కానీ వారి హృదయాలు వారు చెప్పినదానితో సరిపోలేదు. నోటితో పలికేవారు, కాని మనస్సు వారు చేప్పిన మాటలకు అనుగుణముగా నడుచుకునేది కాదు. మరల ఇలా తెలిపారు. " ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఒకవేళ ఏ వ్యక్తి అయినా కేవలం నోటితో నేను దేవుడు ఒక్కడే అని విశ్వసించుచున్నాను, మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వంను విశ్వసించుచున్నాను అని పలికి, అలాగే విశ్వాస సూత్రాలను పాటిస్తూ ఉన్నప్పటికి ఒకవేళ అతని మనస్సు అతని పలుకులకు భిన్నమైన స్థితిలోకి పరివర్తనం చేందుతూ ఉన్నట్టైయితే " మనస్ఫూర్తిగా పలుకకుండా కేవలం నోటితో పలికినచో " అట్టి పలుకులు మానవునికి మోక్షాన్ని కల్గించలేవు. ఆ వ్యక్తి ఆచరణాత్మకముగా ఆ విశ్వాస సూత్రాలను పాటించనంత వరకు ఎలాంటి ప్రయోజనం చేకూరదు. ఆచరణాక్మత అంటే ఏమిటి?. ఖుర్ఆన్ కరీంలో వివరముగా తెల్పినట్లుగా అల్లాహ్తాలా ఆదేశాలను పాటించడం.

మరల ఇలా తెలిపారు. " "అన్నిటినీ విడిచిపెట్టి, సర్వశక్తిమంతుడైన భగవంతుని వైపు పూర్తిగా మళ్లినప్పుడే మరియు ప్రపంచంపై విశ్వాసానికి నిజంగా ప్రాధాన్యత ఇచ్చినప్పుడే వారి నిజమైన ప్రయోజనం నెరవేరుతుందని నేను నిజం చెప్తున్నాను." కేవలం ప్రమాణం సరిపోదు, బదులుగా, ప్రాపంచిక విషయాలపై విశ్వాసానికి ఆచరణాత్మకంగా ప్రాధాన్యత ఇవ్వాలి."

మరల ఇలా తెలిపారు. " గుర్తుంచుకోండి, ప్రజలు ఇతర మానవులను మోసగించవచ్చు మరియు ఒక వ్యక్తి ఐదు పూటల ప్రార్థనలు లేదా పుణ్యకార్యాలు చేస్తూ ప్రజలను మోసం చేయవచ్చు" ఎవరైనా ప్రార్థనలు చేయడం లేదా మసీదుకు వచ్చి స్వచ్ఛంద ప్రార్థనలు చేయడను చూసి, . రోజూ ఐదు పూటల నమాజులు చేయడం కోసం క్రమం తప్పకుండా మసీదుకు హాజరవుతారు.వారు ఇతర పుణ్యాలను చేపట్టి, చందాలు చెల్లించడాన్ని చూసి, ఇతరులు ఆ వ్యక్తిని సద్గురువుగా భావిస్తారు. అలా (ప్రజలను మోసం చేయవచ్చు) కానీ సర్వశక్తిమంతుడైన దేవుణ్ణి మోసం చేయలేడు. అందుకే ఒక వ్యక్తి యొక్క చర్యలు ముఖ్యంగా నిజాయితీగా ఉండాలి (ఒక వ్యక్తి చేసే ఆచరణాత్మక చర్యలు కూడా అత్యంత చిత్తశుద్ధితో ఉండాలి). చిత్తశుద్ధి అంటే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కోసమే ఏదైనా చేయడం. ఈ ప్రయత్నమే సామర్థ్యం మరియు శ్రేష్ఠతను అభివృద్ధి చేస్తుంది. మరల ఇలా తెలిపారు. ""మనం ప్రతిరోజూ పఠించే కలిమా యొక్క అర్థాలను మనం అర్థం చేసుకోవాలి అని ఇప్పుడు గుర్తుంచుకోవాలి. కలిమా అర్థమేమనగా నా ఆరాధ్యదైవం, నా ప్రియుడు, నా పరమార్థం అన్ని అల్లాహ్యే అని మానవుడు నోటితో ప్రకటిస్తూ మనస్సుతో బలపర్చడం.

నేను ముందుగా తెల్పినట్లుగా హుజూర్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. ఇలా అనే పదం ప్రియమైన, ముఖ్యలక్ష్యం, ఆరాధ్యదైవం కొరకు ఉచ్చరించబడుతుంది. అందరి కంటే ఎక్కువ అతనినే ప్రేమించవలెను. అతడే లక్ష్యం కావలెను. మానవుడు సాధించాలనుకున్న ఆకాంక్ష కావలెను. అంతేగాని ప్రాపంచిక సాధన కాకూడదు. ఎలాంటి గోప్యమైన అన్యారాధనల భావాలు లేకుండా కేవలం అతనినే మాత్రమే ఆరాధించవలెను. మరల ఇలా తెలిపారు. ఇలా అనే పదం ప్రియమైన వారిని, అంతిమ ప్రయోజనం మరియు ఒకరి ఆరాధన వస్తువును సూచిస్తుంది. ఈ కలిమా ముస్లింలకు బోధించిన పవిత్ర ఖురాన్లోని అన్ని బోధనల సారాంశం. ఇంత గొప్ప మరియు విశాలమైన పుస్తకాన్ని గుర్తుంచుకోవడం అంత సులభం కాదు కాబట్టి (పవిత్ర ఖురాన్లో ఉన్నవన్నీ గుర్తుంచుకోవడం సులభం కాదు), ఇస్లామిక్ బోధనల సారాంశాన్ని ఎల్లప్పుడూ మనస్సులో ఉంచుకునేలా ఈ కలిమా బోధించబడింది. సారాంశం ఏమిటి? ఇది లా ఇలాహా ఇల్లల్లాహ్ అనగా అల్లాహ్ తప్ప మరే దేవుడు లేదు. అల్లాహ్ తప్ప పూజించే వస్తువు లేదు. అతను అంతిమ లక్ష్యం, అంతిమ ప్రయోజనం మరియు అత్యంత ప్రియమైనవాడు. ఈ వాస్తవికత ఒక వ్యక్తిలో చొప్పించబడని వరకు, వారు మోక్షాన్ని పొందలేరు. అందుకే ప్రవక్త ఇలా అన్నారు:మన్ ఖాల లా ఇలాహా ఇల్లల్లాహు దఖలల్ జన్నత "అంటే, 'అల్లాహ్ తప్ప మరే దేవుడు లేడని హృదయపూర్వకంగా అంగీకరించేవాడు స్వర్గంలోకి ప్రవేశిస్తాడు.'

ఇతర వ్యక్తులను మోసగించవచ్చనే వాస్తవాన్ని వివరిస్తూ, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇలా తెలిపారు. , "ఒక రామచిలుక వలే పదాలను పదే పదే చెప్పడం వల్ల ఒక వ్యక్తికి స్వర్గంలో ప్రవేశం లభిస్తుందని ప్రజలు భావిస్తే, ఈ వాస్తవికతయే దానిలో ఉన్నదని భావించినచో ఇక ఆచరణలన్నియు వృథా మరియు పనికిరానివిగా మారిపోతాయి. అన్ని చర్యలు పనికిరానివి మరియు పనికిరాని. (కేవలం లా ఇలాహా ఇల్లల్లాహు ను పలికినచో స్వర్గం లభించినచో ఆచరణాత్మక చర్యలన్నీ అంతరించిపోతాయి.) అలాంటప్పుడు ఖురాన్లో ఉన్న ఇన్ని ఆజ్ఞల అవసరం ఏమున్నది? నవూజు బిల్లాహ్ అలాంటప్పుడు షరియత్ పనికిరాకుండా పోతుంది. అయితే ఇది అలా కాదు. వాస్తవికత ఏమిటంటే కలిమ యొక్క అర్థాలు ఒక వ్యక్తి హృదయంలోకి ఆచరాణాత్మక ప్రవేశించాలి. ఇది జరిగినప్పుడు, ఆ వ్యక్తి నిజంగా స్వర్గంలోకి ప్రవేశిస్తాడు. మానవుడు ఈ వాస్తవాన్ని గ్రహించినప్పుడే అనగా లా ఇలాహా ఇల్లల్లాహు అల్లాహ్ తప్ప మరే దేవుడు లేడు అనే అర్థాల వాస్తవాన్ని అర్థం చేసుకున్నప్పుడు, వారు స్వర్గంలోకి ప్రవేశిస్తారు, మరణించిన తర్వాత మాత్రమే కాదు, ఈ జీవితంలో కూడా వారు దానిని అనుభవిస్తారు.

మరొక సందర్భంలో, ఒక సమావేశ సమయంలో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా ప్రస్తావించారు, దానిని మరొక వార్తాపత్రిక వివరంగా ఉ టంకించింది. హుజూర్ (అ) ఇలా అన్నారు, "సర్వశక్తిమంతుడైన దేవుడు కేవలం మాటలతో సహవాసం చేయడు, అతను హృదయాలతో సహవాసం చేస్తాడు.

ఎవరైతే తమ హృదయాలలో కలిమా యొక్క అర్థాన్ని మరియు సర్వశక్తిమంతుడైన దేవుని మహిమను పూర్తిగా తమ హృదయాలలో నాటుకుంటారో, అప్పుడు వారు స్వర్గంలోకి ప్రవేశిస్తారని దీని అర్థం. ఒక వ్యక్తి నిజంగా కలిమా ధృవీకరించినప్పుడు, దేవుడు తప్ప మరెవ్వరూ వారికి ప్రియమైనవారు కానప్పుడు (ఒక వ్యక్తి నిజంగా కలిమా పఠిస్తే, వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ను తప్ప మరెవరినీ ప్రేమించలేరు.) వారు అల్లాహ్ను తప్ప మరెవరినీ ఆరాధించరు. (వారుగోప్యముగా కూడా మరెవరిని పూజించలేరు). దేవుణ్ణి తప్ప మరొకటి కోరుకోడానికి వారికి ఇంకేమీ లేదు. (సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రసన్నత తప్ప వారు వెతకడానికి ఇంకేమీ లేదు).ˢ సాధువులు, మార్గనిర్దేశం చేసే నక్షత్రాలు మరియు సన్యాసులు శ్రేణులను పొందాలనుకునేవారు అందరూ లా ఇలాహా ఇల్లల్లాహు అనగా అల్లాహ్ తప్ప మరే దేవుడు లేడు అనే విశ్వాసాన్ని హృదయపూర్వకంగా విశ్వసించాలి మరియు దాని అర్థాలను అనుసరించాలి.

మరల ఈ విషయాన్నే ప్రస్తావించుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. ''ఇది నిజం, మరియుు ఒక వ్యక్తికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కాకుండా మరే ఇతర ప్రియమైనవారు లేనట్లయితే, వారికి ఏ బాధ లేదా అసౌకర్యం ఎలాంటి దుఃఖాన్ని బాధను కలిగించదని వారు త్వరగా గ్రహిస్తారు. (ఒక వ్యక్తి తమ బాధ కూడా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కోసమే అని గ్రహిస్తే, ఆ బాధ అతనికి ఎటువంటి దుఃఖాన్ని కలిగించలేదు) ఈ ఇబ్బందుల కారణంగా వారు చింతించరు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన స్నేహితులకు సహాయం చేయడానికి వేగంగా వస్తాడని మరియు కొన్నిసార్లు, వాస్తవానికి, చాలా సార్లు, అతను మనశ్శాంతిని చేకూర్చుతాడని అతనికి తెలుస్తుంది. మరల ఇలా తెలిపారు. ఇవి అబ్దల్ మరియు కుతుబ్లకు ఇవ్వబడిన స్థానములు. ప్రాపంచిక విషయాల కంటే భగవంతుడిని పొందడమే లక్ష్యం అయితే, భగవంతుని ప్రీతిని పొందడమే ఉద్దేశమైతే చింతించాల్సిన పని ఏ మాత్రం లేదు. సహచరులు కూడ ఈ విషయాన్ని అర్థం చేసుకున్నారు. ఇది కుతుబ్ లేదా అబ్దల్ లేదా నిర్దిష్ట స్థాయి వ్యక్తులకు మాత్రమే ఈ స్థానములు అందించబడుతాయని కాదు, చాలా మంది సహచరులు ఈ స్థాయికి చేరుకున్నారు. వారు ఈ విషయాన్ని అర్థం చేసుకున్నారు, అందుకే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సహచరులను మనకు ఆదర్శంగా మార్చాడు.

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. "" మేము విగ్రహారాధనకు ఎక్కడ పాల్పడుతున్నాము అని మీరు భావించకండి. ." ఇది ఒక సాధారణ వ్యక్తికి గొప్ప స్థాయి అని పేర్కొన్న తర్వాత హుజూర్ (అ) ఇలా తెలిపారు. మేము విగ్రహారాధనను చేయడం లేదు కదా, ఇదే మాకు సరిపోతుందని మీరు భావించకండి. మేము కూడ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ను మాత్రమే ఆరాధిస్తున్నాము. అని చెప్పుకోవడం సరిపోదు. మరల ఇలా తెలిపారు. "విగ్రహారాధనకు దూరంగా ఉండడం ఒక చిన్న పని అని గుర్తుంచుకోండి. వాస్తవాల గురించి అవగాహన లేని హిందువులు ఇప్పుడు విగ్రహారాధనను విరమించుకుంటున్నారు. (వారికి దేవుడు మరియు దేవుని ఏకత్వం యొక్క వాస్తవికత గురించి తెలియదు, అయినప్పటికీ వారు విగ్రహాలను ఆరాధించడం మానేస్తున్నారు.) దేవునితో భాగస్వాములను చేయడం కేవలం మానవులు మరియు విగ్రహాలకు మాత్రమే పరిమితం కాదు. (ఇది మానవులు మరియు విగ్రహాల వంటి భౌతిక వస్తువులను ఆరాధించడం మానేయడానికి మాత్రమే పరిమితం కాదు, ఇతర నిరాకారమైన అస్తిత్వాలను కూడా ఆరాధిస్తుంటారు. ) ఇది, సర్వశక్తిమంతుడైన అల్లా పవిత్ర ఖురాన్లో పేర్కొన్నట్లుగా, స్వార్థపూరిత కోరికలు

మరియు అవాంచిత ఆలోచనలను అనుసరించడం కూడ ఆరాధనయే అవుతుంది. ." సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు భిన్నముగా అవి నిలిచినప్పుడు మరియు అవి మనలను లా ఇలాహా ఇల్లల్లాహు నుండి దూరంగా తీసుకవెళ్ళినప్పుడు స్వీయ కోరికలు మరియు అవాంచిత ఆలోచనలు కూడ మన ఆరాధనగా మారతాయి, చివరికి ఇవి మనల్ని లా ఇలాహా ఇల్లల్లాహు అనగా అల్లాహ్ తప్ప మరే దేవుడు లేడు నుండి దూరం చేస్తాయి.

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. "ఎవరైనా తన స్వార్థపూరిత కోరికలకు లొంగిపోయి, వాటి కోసం చనిపోయేంత వరకు తన ప్రేరణలకు లోబడేవాడు విగ్రహారాధకుడు మరియు బహుదేవతారాధనుడే అనబడుతాడు. ఈ లా ఇతర అస్తిత్వాలను తిరస్కరించడమే కాకుండా, ఇది అన్ని మరియు ప్రతి పూజా వస్తువును కూడా నిరాకరిస్తుంది. అనగా మనం లా ఇలాహా ఇల్లల్లాహు అనగా అల్లాహ్ తప్ప మరే దేవుడు లేడు అని ప్రకటించినప్పుడు అది భౌతికమైన ఆరాధన వస్తువులను మాత్రమే కాకుండా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కు భిన్నముగా నిలబడు ప్రతి దానిని నిరాకరిస్తుంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌తో సమానంగా దేనినైనా ఏర్పాటు చేసే వ్యక్తి తాను అల్లాను విశ్వసించనని సాక్ష్యమిచ్చినట్లే అని అర్థం. మరల ఇలా తెలిపారు.

"కాబట్టి, అన్ని ఆరాధన వస్తువులు లా ఇలాహా ఇల్లల్లాహు అనగా అల్లాహ్ తప్ప మరే దేవుడు లేడు అనే కలిమా కేవలం అంతర్గతమైనా లేదా బాహ్యమైనా అన్యారాధనలను తిరస్కరించడమే గాకుండా అల్లాహ్‌కు భిన్నముగా దేనిని ప్రకటించినా కూడ అట్టి మానవుడు అల్లాహ్‌ను విశ్వసించడం లేదని అర్థం. కావున లా ఇలాహా అన్ని రకాల అన్యారాధనలను ఖండిస్తుందని అర్థం చేసుకోవాలి. అవి కోరికలైన లేదా అన్యరూపాలలో ఉన్నా వాటిని కూడ ఖండిస్తుంది. మనస్సులో నాటుకపోయి ఉన్నా లేదా బాహ్యముగా ఆరాధించే రూపాలైనా . ఉదాహరణకు, ఒక వ్యక్తి పరికారలపైననే నమ్మకంను పెంచుకున్నచో అది కూడ ఒక రకమైన విగ్రహారధనయే అనబడుతుంది. ఇలాంటి విగ్రహారాధనలు క్షయా వ్యాధిని పోలి ఉంటాయి.

క్షమా వ్యాధికి గురైన వ్యక్తిని పోలి ఉంటుంది. అది లోపలి నుండి నాశనం చేస్తుంది. బహిరంగ విగ్రహాలను గుర్తించడం సులభం మరియు త్యజించడం కూడా అంతే సులభం. వందల వేల మంది ప్రజలు వాటిని త్యజించడాన్ని నేను గమనించాను. ఒకప్పుడు హిందువులతో నిండిపోయిన ఈ దేశం నుండి ఎంతో మంది ముస్లింలు ఉద్భవించలేదా? (ముస్లింలుగా మారిన వారు ఒకప్పుడు విగ్రహారాధన చేసేవారు.) వారు విగ్రహారాధనను విడిచిపెట్టలేదా? నేను ముందుగా చెప్పినట్లుగా హిందూ ప్రజల నుండి విగ్రహాలను పూజించని అనేక వర్గాలు పుట్టుకొస్తూనే ఉన్నాయి. అయితే, విగ్రహారాధన భావన అక్కడ ముగియదు. నిజమే, ఎవరైనా బహిరంగంగా చేసే విగ్రహారాధనను విడిచిపెట్టి ఉండవచ్చు, కానీ ప్రజలు వేలకొలది విగ్రహాలను అంటిపెట్టుకుని ఉంటారు. తత్వవేత్తలు మరియు తార్కికులుగా పరిగణించబడే వారు కూడా ఈ విగ్రహాలను బహిష్కరించలేరు. అలాంటి తత్వవేత్తలు మరియు మేధావులు తమ తత్వాలను మరియు వాదనలను ఉద్రేకంతో ఊరేగిస్తారు, అయినప్పటికీ వారి హృదయాలలో విగ్రహాలు కూడా ఉంటాయి. జ్ఞానంలో వారి అహంకారం వారి విగ్రహంగా మారిపోతుంది. వారి అభిప్రాయాలు వారి విగ్రహాలుగా మారిపోతాయి. మరియు వారు వాటిని తొలగించలేరు.

మరల ఇలా తెలిపారు. """నిజం ఏమిటంటే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క దయ లేకుండా అటువంటి కీటకాన్ని లోపలి నుండి తొలగించలేము, ఎందుకంటే ఈ కీటకం చాలా సూక్ష్మముగా ఉంటుంది. మరియు ఊపరి తిత్తులకు అపారమైన హాని మరియు నష్టాన్ని కలిగిస్తుంది. అనేక మంది అంతర్గత కోరికల ప్రభావంతో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క హక్కులను మరియు అతని పరిమితులను విడిచిపెట్టి దూరంగా వెళ్ళుతారు. అదే విధముగా వారు దేవుని దాసుల హక్కులను విస్మరిస్తారు. వారు అజ్ఞానులు అని కాదు. నిజానికి వారిలో మీరు పండితులు మరియు మేధావులు, మరియు వేదాంతవేత్తలు మరియు సాధువులుగా పరిగణించబడుతున్న వేలాది మంది మనకు కనిపనిస్తుంటారు. అయినప్పటికీ, వారు కూడా అదే కీటకంతోనేతో బాధపడుతున్నారు. దేవుని దాసుల హక్కులను చెల్లించని యెడల కూడ వారు లా ఇలాహా ఇల్లల్లాహు యొక్క భావాన్ని మర్చిపోతున్నట్లే. అలాంటి విగ్రహాలను విడనాడడం చాలా ధైర్యంతో కూడిన పని. మీరు పవిత్రులుగా భావించే ఆ ఆకర్షణీయమైన వ్యక్తులలో కూడా ఇలాంటి విగ్రహాలు దాగి ఉన్నాయి.

ఇలాంటి విగ్రహాలను వదిలి వేయడానికి చాలా ధైర్యం కావలెను. పూర్తి స్థాయిలో అల్లాహ్ తాలా హక్కులను నెరవేర్చవలెను. పూర్తి స్థాయిలో దేవుని దాసుల హక్కులను చెల్లించవలెను. అప్పుడు మాత్రమే లా ఇలాహా ఇల్లల్లాహ్ అనగా అల్లాహ్ తప్ప మరే దేవుడు లేడు అనే పదానికి అసలు అర్థం అర్థమవుతుంది. ఇది నిజమైన ధైర్యం, వీటిని గుర్తించగలిగేవాడు నిజంగా తెలివైనవాడు మరియు వివేకవంతుడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: """ఈ విగ్రహాలు పరస్పర శత్రుత్వానికి మూలకారణం, ఆ తదనంతరం సంఘర్షణ మరియు రక్తపాతానికి దారితీస్తుంది. ఒక్క వ్యక్తి తన సోదరుడి హక్కును దోచుకుంటాడు, వేలకు వేల దుర్మార్గాలకు దారి తీస్తాడు. ఇటువంటి సంఘటనలు ప్రతి రోజు మరియు ప్రతి క్షణం జరుగుతాయి. భౌతిక సాధనాలపై ఎంత ఎక్కువగా ఆధారపడుతారనగా వారి దృష్టిలో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఒక పనికిరాని అవయవంగా మిగిలిపోతాడు.

మరల ఇలా తెలపారు. """దేవుని ఏకత్వం యొక్క నిజమైన అర్థాన్ని అర్థం చేసుకున్నవారు చాలా తక్కువ మంది ఉన్నారు. ఈ విషయంలో ప్రజలను ప్రశ్నిస్తే వెంటనే వారు మేము ముస్లింలము కదా? మేము కలిమాను పఠించడం లేదా అని వాదిస్తుంటారు. అయితే, కేవలం కలిమాను ఉచ్చరిస్తే సరిపోతుందని వారు నమ్మడం దురదృష్టకరం. కలిమా తయ్యిబా వెనుక ఉన్న సత్యాన్ని వెలికితీసి, ఆచరణాత్మకంగా దానికి కట్టుబడి ఉంటే, అతను గొప్ప పురోగతిని సాధించగలడని మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క అసాధారణమైన మరియు ఆశ్చర్యపరిచే శక్తులను చూడగలడని నేను నిశ్చయంగా చెప్తున్నాను.

ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించండి!. నేను ఒక సాధారణ ప్రసంగీకుడి స్థాయిలో మీ ముందు నిలబడలేదు. నేను సాక్ష్యమివ్వడానికి మరియు సర్వశక్తిమంతుడైన అల్లా నాకు ఇచ్చిన సందేశాన్ని తెలియజేయడానికి ఒక ఇక్కడ నిలబడి ఉన్నాను. ఈ సందేశం వినబడిందా లేదా అంగీకరించబడిందా అనే దానితో నేను ఆందోళన చెందను. దానికి సంబంధించి మీరు జవాబుదారీగా ఉంటారు. నేను నా బాధ్యతను నెరవేర్చాలి. చాలా మంది ప్రజలు నా సంఘంలోకి ప్రవేశించి, దేవుని ఏకత్వాన్ని ధృవీకరించినప్పటికీ, వారు దానిని నిజంగా విశ్వసించరని నేను విచారంతో చెబుతున్నాను.

తన సహోదరుని హక్కును అపహరించేవాడు, నమ్మకద్రోహుడని లేదా ఇతర దుర్మార్గాలలో నిమగ్నమై ఉన్నచో అతడు విశ్వాసుడని నేను ఖచ్చితంగా చెప్పలేను, ఎందుకంటే ఇది అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహం. దానిని సాధించిన తర్వాత, ఆ వ్యక్తి అసాధారణమైన పరివర్తనంనకు గురవుతాడు. (దేవుని ఏకత్వాన్ని విశ్వసించేవాడు తప్పనిసరిగా పరివర్తన చెందుతాడు.) సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అలాంటి వ్యక్తులను ప్రేమిస్తాడు , ఫలితముగా దుర్మార్గం, ద్వేషం, అసూయ మరియు వాత్సల్యం అనే విగ్రహాలు వారిలో కొనసాగలేవు. ఈ పరివర్తన జరిగినప్పుడు వారు దేవుని ఏకత్వానికి నిజమైన అనుచరులు అవుతారు అప్పుడు అహంకారం, అభిమానం, ద్వేషం, శత్రుత్వం, అసూయ, లోపము, కపటత్వం, నమ్మకద్రోహం మొదలైన అంతర్గత విగ్రహాలను తొలగించబడుతాయి. అలాంటి విగ్రహాలు వారిలో ఉన్నంత వరకు, లా ఇలాహా ఇల్లల్లాహు అనగా అల్లాహ్‌తప్ప మరే దేవుడు లేడు అనే వారి ప్రకటనలో వారు సత్యవంతులుగా ఎలా పరిగణించబడతారు?.

కాబట్టి, ఈ రంజాన్ సందర్భంగా, మనలో ప్రతి ఒక్కరూ ఈ విగ్రహాల నుండి మనల్ని మనం శుద్ధి చేసుకోవడానికి కృషి చేయాలి, అప్పుడే లా ఇలహా ఇల్లల్లాహు యొక్క భావాన్ని అర్థం చేసుకోగలము. మరియు కలిమాను విశ్వసించగలుగుతాము. మరల ఇలా తెలిపారు. "ఇందులో ఇతర వస్తువులపై ఆధారపడటాన్ని వదులుకోవాల్సిన అవసరం ఉన్నందున, 'భగవంతుడు ఒక్కడే మరియు భాగస్వామి లేడు' అని చెప్పడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు అనేది వాస్తవం. ఒక విషయంలో, ఒక వ్యక్తి కలిమాను పఠిస్తాడు, అయినప్పటికీ ఆసక్తికి విరుద్ధమైన విషయం ఎదురైనప్పుడు, వారు తమ కోపానికి మరియు ఆవేశానికి లోబడి పోతాడు. ఈ మరుగున పడిన ఆరాధనా వస్తువులు ఉన్నంత వరకు, భగవంతుని ఏకత్వంలో ఒక నిజమైన విశ్వాసికి లభించునట్టి హోదాను పొందగలరని ఎన్నడు భావించకండి. ఎప్పటి వరకైతే ఎలుకలు భూమిలో ఉంటాయో అప్పటి వరకు ప్లేగు వ్యాధి నుండి సురక్షితముగా ఉన్నామని భావిచకండి అని నేను పదేపదే చెబుతున్నాను. ఎలుకలు భూమిలో దాగిఉన్నంత కాలం అనగా పాపముల అనబడే ఎలుకలు. ఒకరి విశ్వాసం సురక్షితంగా ఎన్నడు ఉండదు. నా మాటలను

జాగ్రత్తగా గమనించి వాటి ప్రకారం నడుచుకొనుటకు ప్రయత్నించండి! . కాబట్టి, కలిమా యొక్క సారాంశమేమనగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మాత్రమే ఆరాధనకు అర్హుడు, ప్రియమైన మరియు అంతిమ ప్రయోజనం. అన్ని అంతర్గత దుర్గుణాల నుండి తమను తాము శుద్ధి చేసుకుంటే మరియు వారి హృదయాలలో ఉన్న విగ్రహాలను తొలగించినప్పుడు మాత్రమే ఈ స్థాయిని పొందవచ్చు. (మాల్ఫుజాత్ సంపుటి 9, పేజీలు. 101-108, పుట 104పై ఫుట్‌నోట్‌తో సహా 1984)

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మన ప్రత్యేక ప్రయత్నాలు మరియు ప్రార్థనల ద్వారా, రంజాన్ యొక్క మిగిలిన రోజుల్లో మన అంతర్గత దుర్గుణాలన్నింటినీ తొలగించుగాకా!.

దాగి ఉన్న అన్ని రకాల షిర్క్‌ల నుండి మనం రక్షించుకుందాం. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మన ఏకైక ఆరాధన వస్తువుగా, మన అంతిమ ప్రయోజనం మరియు ప్రియమైన వ్యక్తిగా మారాలి. లా ఇలాహ్ ఇల్లల్లాహు అనగా అల్లాహ్ తప్ప మరే దేవుడు లేడు యొక్క వాస్తవికతను అర్థంచేసుకోనువారము కావలెను. మరియు ముహమ్మద్ రసూలుల్లాహ్ అని ప్రకటించినప్పుడు ఆc హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు అందించిన ఆధర్శవంతమైన జీవితం మన కన్నుల ముందు కదలాడాలి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అనుగ్రహం లేకుండా దీనిని సాధించలేము. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అనుగ్రహాన్ని పొందేందుకు, మనం ఆచరణల ద్వారా మరియు ఆధ్యాత్మికత ద్వారా మనం పోరాడాలి, కృషి చేస్తూండాలి.

రంజాన్ చివరి పది రోజులలో, ప్రజలు తరచుగా లైలతుల్ ఖద్ర్ గురించి మాట్లాడతారు. కాని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ఆజ్ఞలకు అనుగుణంగా మన ప్రతి మాటను మరియు ప్రతి పనిని మార్చడానికి సిద్ధంగా ఉన్నప్పుడు మాత్రమే లైలతుల్ ఖద్ర్‌ను నిజంగా అనుభవించగలుగుతాము. ఎల్లప్పుడూ ఇందుకు అనుగుణముగా ప్రయత్నించండి. దీనిని జీవితాల్లో ఒక శాశ్వతమైన మార్పుగా స్వీకరించండి. ఇది నిజంగా లైలతుల్ ఖద్ర్ సాధించడానికి నిజమైన సంకేతం. ఒక వ్యక్తి ఒక కాంతిని చూశాడని, ఒక నిర్దిష్ట వస్తువును చూశాడని లేదా అనుభవించాడని లేదా వర్షం కనిపించిందని లేదా ఒక నిర్దిష్ట సువాసనను పొందానని చెప్పుకోవడం,

ఇవన్నీ తాత్కాలిక సంకేతాలు. లైలతుల్ ఖద్ర్ అనుభవించినందుకు నిజమైన సంకేతం ఒకరి హృదయంలో పరివర్తన జరగడమే. కొన్ని జమాత్‌లు నేను చెప్పిన దాని వెలుగులో ప్రార్థనల కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేశారు: మనం మూడు రోజులు హృదయపూర్వకంగా ప్రార్థిస్తే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రత్యేక ఆశీర్వాదాలను పొందవచ్చు. ఈ మూడు రోజులు ప్రార్థనలకు అంకితం చేసి, తరువాత మరల పాత మార్గాలకు తిరిగి అనుసరిస్తూ మరియు కలిమా యొక్క నిజమైన లక్ష్యాన్ని మరచిపోయినచో వాటి వలన ఎలాంటి ప్రయోజనం కలుగదు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు మన హృదయాల పరిస్థితులు మరియు మన ఉద్దేశాల గురించి తెలుసునని గుర్తుంచుకోవాలి. అతని నుండి ఏదీ దాచబడలేదు మరియు దీని వలన ఎటువంటి ప్రయోజనం ఉండదు.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రసన్నతను పొందాలనే ఉద్దేశ్యంతో మీరు ఈ రోజులను ప్రార్థనకు అంకితం చేయాలనుకుంటే, ఈ రోజుల ప్రార్థనలను మీ జీవితానికి శాశ్వతంగా అలవర్చుకోవాలని ప్రతిజ్ఞ చేసినచో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రత్యర్థులచే మనపై ఉన్న కష్టాలను తొలగించడానికి తన ప్రత్యేక మద్దతు మరియు సహాయాన్ని వ్యక్తపరుస్తాడు, ఇన్షా అల్లాహ్. అల్లాహ్ తాలా తన వాగ్దానం మేరకు మన మిత్రుడు అవుతాడు. ఏది ఏమైనప్పటికీ, జమాత్‌లోని ప్రతి సభ్యుడు, ఎటువంటి మినహాయింపు లేకుండా, వారిలో ఈ మార్పును తీసుకువస్తే, అది విప్లవాత్మకమైన మార్పును తీసుకురాగలదని కూడా నేను పేర్కొన్నాను.

కాబట్టి, అలాంటి మార్పు తమలో కలిగించకపోతే, ఈ కార్యక్రమాలను రూపొందించిన వారు మూడు రోజుల తర్వాత, దేవుడు నవూజు బిల్లాహ్ తమ ప్రార్థనలు ఆలకించలేదని, లేదా విప్లవాత్మక మార్పు సంభవించలేదనిభావించకూడదు. వాస్తవానికి, సర్వశక్తిమంతుడైన అల్లా జమాత్ విజయాలను అతి త్వరలో లేదా కొంతకాలం తర్వాత ప్రసాదిస్తానని హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వాగ్దానం చేశాడు. నిజానికి, మనలో మనం విప్లవాత్మకమైన మార్పు తెచ్చుకుంటే మరియు లా ఇలాహ్ ఇల్లల్లాహు యొక్క నిజమైన స్ఫూర్తిని అర్థం చేసుకుంటూ సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించినచో మరియు ఆయనను మన ఏకైక లక్ష్యం మరియు మన ప్రియమైన వ్యక్తిగా చేసుకున్నచో , ప్రపంచం పట్ల మనకున్న ప్రేమ కంటే సర్వశక్తిమంతుడైన భగవంతుని పట్ల మనకు ఎక్కువ ప్రేమ ఉన్నచో , అతని ప్రీతి పొందడమే మన లక్ష్యమైనచో మనం ఈ విప్లవాత్మక మార్పును త్వరగా తీసుకురాగలము.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దేనిపైనా ఆధారపడడు మరియు అతని వాగ్దానాలలో కొన్ని షరతులను కలిగి ఉన్నాడుఅది నెరవేర్చాల్సిన అవసరం ఉంది. అందువల్ల, మనలో శాశ్వతమైన మార్పును కలిగించడానికి ప్రతిజ్ఞ చేయవలసి ఉంటుంది.

ఆc హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం రంజాన్ చివరి పది రోజులు నరకాగ్ని నుండి రక్షణ పొందే రోజులని పేర్కొన్నారు. అలాగే, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కలిమాను హృదయపూర్వకంగా పఠించేవాడు, అంటే: లా ఇలాహ్ ఇల్లల్లాహు ముహమ్మద్ రసూలుల్లాహ్ అని మనస్ఫూర్తిగా పలికినచోఎఅలాంటి వ్యక్తి నరకాగ్ని నుండి రక్షించబడుతాడు. అందువల్ల, ఈ అంశాలన్నీ శాశ్వత ప్రాతిపదికన ఒక వ్యక్తి ఆచరణాత్మక ప్రయత్నం చేయాల్సిన అవసరం ఉందని మన దృష్టిని ఆకర్షిస్తాయి.

హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పిన విషయాలను నేను వివరముగా మీ ముందు ప్రస్తావించాను. లా ఇలాహ్ ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహ్ ను పలకడమే కాకుండా ఆచరణాత్మకముగా కూడ తప్పకుండా ప్రదర్శించాలి.

కాబట్టి, ఈ రంజాన్ చివరి పది రోజుల నుండి గరిష్ఠ ప్రయోజనాన్ని పొందేందుకు మరియు లైలతుల్ ఖద్ర్‌ను నిజంగా పొందాలంటే, మనం కలిమా: ? లా ఇలాహ్ ఇల్లల్లాహు ముహమ్మదు ర్రసూలుల్లాహ్ ను హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లుగా మన హృదయాలు మరియు మనస్సుల లోతులలో నుండి ప్రతిధ్వనించేలా చూడాలి.

మన ప్రతి చర్యలో మనం దీనికి కట్టుబడి ఉండాలి. సర్వశక్తిమంతుడైన అల్లా మన జీవితాన్ని దీనికి అనుగుణంగా నడిపించుగాకా!. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ శాంతిని మరియు స్థిరత్వాన్ని ప్రసాదించాలని ఈ రోజుల్లో సాధారణంగా ప్రపంచం కోసం ప్రార్థించండి. సర్వశక్తిమంతుడైన అల్లా మానవాళికి తన దయ మరియు దీవెనలు ప్రసాదించుగాక!.

# ముఖ్య ప్రకటన....

**నూర్ ఆసుపత్రి ఖాదియాన్‌లో ఒక ఎక్స్‌రే టెక్నిషన్ అవసరం ఉన్నది.**

**నిబంధనలు:**

(1) అభ్యర్థి వయస్సు 37 సం॥ కు మించరాదు. (2) అభ్యర్థి ప్రభుత్వ లేదా ప్రముఖ రిజిష్టర్డు సంస్థలో ఎక్స్‌రే టెక్నిషన్ కోర్స్ చేసి ఉండాలి. దానిని పారామెడికల్ కౌన్సిల్ ఆఫ్ పంజాబ్ ఆమోదించునదై ఉండాలి. (3) డాక్టర్ మార్గదర్శకాలను చదవడానికి ఆంగ్ల భాష మంచిగా వచ్చి ఉండాలి. ( 4 ) అనుభవం గల అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. (5) బదర్ వార పత్రికలో ప్రచురించిన తరువాత రెండు నెలల లోపల చేసుకున్న అభ్యర్థన ప్రతాలను మాత్రమే పరిశీలించడం జరుగుతుంది. (6) ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను జిల్లా అమీర్ లేదా స్థానికి అమీర్ లేదా సదర్ లేదా ముబల్లిఘ్ ఇంచార్జ్‌తో ధృవీకరించి పంపించవలెను. (7) ఇంటర్వ్యూలో ఉత్తీర్ణులైన తరువాతయే నూర్ ఆసుపత్రిలో మెడికల్ చెకప్ చేయబడును. నూర్ ఆసుపత్రి ఆరోగ్యముగా ఉన్నట్లుగా ధృవీకరించిన అభ్యర్థులను మాత్రమే సేవకులుగా స్వీకరించడం జరుగుతుంది. (8)ఎంపిక జరిగిన తరువాత అభ్యర్థులు స్వయముగా ఖాదియాన్‌లో నివాసంను ఏర్పర్చుకోవాలి. (9) ప్రయాణ ఖర్చులు మరియు మెడికల్ చెకప్ ఖర్చులు అభ్యర్థులే భరించాలి. (10) ఈ ఉద్యోగం కోసం దివాన్ కార్యాలయం నుండి అప్లికేషన్ ను పొందవచ్చును. (11) అభ్యర్థులు ఇంటర్వ్యూ కోసం వచ్చినప్పుడు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌ను వెంట తీసుకరాగలరు.

నోట్: వ్రాత పరిక్ష మరియు ఇంటర్వ్యూ తేదీలను అభ్యర్థులకు తరువాత తెలియజేయబడును.

ఇతర వివరాల కోసం నజారత్ దీవాన్ సదర్ అంజుమన్ అహ్మదియ్యను సంప్రదించగలరు. ఫోన్: 09646351280/09682587713

కార్యాలయం ఫోన్ నెం॥ 01872-501130

(1వ పేజి తరువాత) నమాజ్ అనగా తన దైవాన్ని దర్శించుకోవడం. దైవదర్శనం ఒక అనుగ్రహం. తన దైవాన్ని ధర్మించుకోవడాన్ని ఏ వివేకవంతుడు భారంగా భావించడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రార్థన వైభవాన్ని గూర్చి ఈ విధముగా తెలిపారు. క అన్నక తరాఉ వ ఇన్ లమ్ తకూన్ తరాహు ఫ ఇన్నహు యరాక (ముస్లిం, సంపుటి 1, కితాబుల్ ఈమాన్) అర్థం నిజమైన నమాజ్ అనగా నీవు దేవున్ని చూస్తున్నావు అని లేదా ఆ సమయంలో దేవుడే నిన్ను చూస్తున్నాడు అని ఆ సమయంలో నమ్మకాన్ని కల్గియుండడం. కావున ఇంతగొప్ప అనుగ్రహాన్ని భారంగా భావించడం నిజముగా మూర్ఖత్వమే. అల్లాహ్ తాలా యొక్క గొప్ప గొప్ప అనుగ్రహాలలో నమాజ్ ఒకటి. నాదృష్టిలో ఒక్క నమాజ్‌ను వదిలివేసిన వ్యక్తి కూడ నమాజ్ చేయువాడిగా పిలువబడడు. ఎందుకనగా ఇఖామతు స్సలాత్ అని ఆదేశించడం జరిగింది. పైగా నమాజ్ నిరంతర ప్రక్రియను కోరుతుంది. అందుకే ఒక్క నమాజ్‌ను వదిలి వేసినా కూడ అది నిరంతర ప్రక్రియ అనబడదు.

నాఫిలతన్‌ల్లక అనే పదం ద్వారా మీకు ప్రార్థనలు చేయు భాగ్యాన్ని కల్పించడం మేము మీపై చేసిన ఉపకారం అని తెల్పడం జరిగింది. లేదా తహజ్జుద్ నమాజ్ బహుశా గత ప్రవక్తలకు విధిగావించబడి ఉండకపోవచ్చును. అప్పుడు దీని అర్థం ఈ తహజ్జుద్ నమాజ్ భాగ్యాన్ని కల్పించడం నిజంగా నీకు ఒక వరంలాంటిది.

మఖామ మ్మహమూద... మఖామ మ్మహమూదలో ఒక గొప్ప భవిష్యవాణి గలదు. ప్రపంచంలో మరే వ్యక్తిని దూషించనంతగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించడం జరిగింది. దోపిడి దారుడు, చెడ్డవాడు, దుష్కార్యములు చేయువాడు. ఇలా హుజూర్ (స)ను దూషించిన దానిలో కోటి భాగం కూడ ఒక నీచుడిని దూషించలేదు. నేటికి కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషిస్తూనే ఉన్నారు. కావున అల్లాహ్ తాలా హుజూర్ (స)కు మఖామ మ్మహమూద ను అనుగ్రహించి ఆయా దూషణలను కడిగివేయడం జరిగింది. మరల ఇలా తెలిపాడు. శత్రువులు దూషించిన కొద్ది నేను విశ్వాసుల ద్వారా నీ పక్షంలో దరూద్‌ను పఠింప జేయుదును. అలా దైవ సన్నిధి నుండి స్వయముగా మీరు ప్రశంసించబడుతారు. అలాంటి పరిస్థితులలో శత్రువుల దూషణలకు ఇక అర్థమేముంటుంది.

మఖామ మ్మహమూద్ అనగా మధ్యవర్తిత్వం అనికూడ అర్థం వస్తుంది. ఎందుకనగా హదీస్‌ల ద్వారా నిరూపించబడినదేమనగా, అన్ని జాతులకు చెందిన ప్రజలు వారి వారి ప్రవక్తల నుండి నిరాశ నిస్పృహలకు గురై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి మధ్యవర్తిత్వం కోసం వచ్చేదరు. హుజూర్ (స) వారి విషయంలో మధ్యవర్తిత్వం చేస్తారు. అలా ఈ ప్రపంచంలో దూషించిన ఆయా జాతుల ప్రజల నోటి నుండే హుజూర్ (స) పట్ల అభిమానంను మరియు ప్రశంసల జల్లులను కురిపించబడును. ఇదొక అత్యున్నతమైన స్థానం. మఖామ మ్మహమూద స్థానం.

మఖామ మ్మహమూద అనగా నా దృష్టిలో మహ్ది అవతరణ. ఎందుకనగా వారి అవతరణ సమయం కూడ అదే అని తెల్పడం జరిగింది. అనగా ముసల్మానులు ఇస్లాం పట్ల అవిధేయతను చూపించడం వలన అవిశ్వాసులు తమ తమ అవిశ్వాసంలో హద్దులు మీరిపోతారని భవిష్యవాణి చేయడం జరిగింది. అలాంటి సమయంలో అల్లాహ్ తాలా యొక్క ఆ యోధుడు అవతరించి దూషించు వారి ఆసక్తిని ప్రశంసించు క్రమంలోకి మార్చును. ఇది కూడ మఖామ మ్మహమూద యొక్క అద్భుత భాగమే. నేను కూడ ఇట్టి సేవయొక్క భాగ్యమును పొందడం కోసమే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత ఘట్టాలను తెలియపర్చుటకు సంవత్సరంలో ఒకటి రెండు రోజులను నిర్ణయించాను. ఆ రోజున హుజూర్ (స) జీవితంను గూర్చి చదవడం వలన వారి మనస్సులో కలిగే భావాలను అన్ని ధర్మాల, మతాల ప్రజలు తమ తమ అభిప్రయాలుగా వ్యక్త పరుస్తారు. అఖిముస్సలాత ఆయతైన్ 5 పర్యాయముల నమాజ్ మరియు తహజ్జుద్‌ల ప్రస్తావన తరువాత మఖామ మ్మహమూద్‌ను ప్రస్తావించడం జరిగింది. దీని ద్వార తెలియజేయునదేమనగా ఏ వ్యక్తికి అయితే శత్రువులు అధికముగా ఉంటారో, దూషించేవారి సంఖ్య ఎక్కువగా ఉంటుందో అందుకు పరిష్కారం వారితో గోడవపడడం కాదు, అందుకు పరిష్కారం అల్లాహ్ తాలా ముందు మరియు అల్లాహ్ ఆస్థానంలో ఫిర్యాదు చేయడం. అప్పుడే ఆ విపత్తులన్ని దూరమైపోతాయి. ఒక దేవుని సామిప్యత లభించినచోఅవమానాలు ప్రశంసలుగా, దూషణలు దుఆలుగా మారిపోతుంటాయి. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలానే చేసి చూపారు. ఎవరైతే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించేవారో ఒకరోజు వారందరు అభిమానులైనారు. అమర్ బిన్ ఆస్, ఖాలిద్, అక్రమాలు పురుషులలో నుండి, హింద మహిళలలో నుండి. ఇందుకు బలమైన నిదర్శనాలు. వీరందరు హుజూర్ (స) దుఆల వలనే ఇస్లాం వైపు ఆకర్శితులైనారు. లేనిచో వారి మనస్సులో నిండియున్న శత్రుత్వంను దూరం చేయడం మానవునికి సాధ్యమయ్యే పనియే కాదు.

(నవూజు బిల్లాహ్ మిన్ జాలిక్) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలో ఏదో లోపం ఉన్నట్లు ఉన్నది అందుకే ప్రజలు వారిని ఇంతగా దూషించారు కావచ్చును అని అర్థమవుతుంది అని కొందరు మూర్ఖులు అంటారు. అందుకు నా సమాధానం ఏమిటనగా అది కాదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను వారిలో ఉన్నటు వంటి లోపాల వలన దూషించేవారు కాదు. హుజూర్ (స)లో ఉన్నటువంటి ప్రత్యేక సుగుణాల వలన దూషించేవారు. ప్రపంచంలోని మరే ప్రవక్తను కూడ మానవ జాతికి ఆదర్శవంతుడిగా ప్రకటించలేదు. అందుకే మరే ప్రవక్త జీవితం కూడ సంపూర్ణముగా సురక్షితముగా లేదు. ఒకవేళ ప్రాపంచింలోని వివిధ మతాల అవతార పురుషులలో ఏ అవతార పురుషుడిదైన జీవిత చరిత్ర సురక్షితుగా ఉన్నచో అది కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత చరిత్రయే. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రతిజీవన ఘట్టం చరిత్ర పుటలలో భద్రపర్చబడి ఉన్నది. హుజూర్ (స) గారి భోజనం చేయు విధానం, మంచినీళు ్ళ త్రాగే విధానం. హుజూర్ (స) నడవడిక, సంభాషణలు, కూర్చునే విధానం, కదిలే విధానం, మౌనంగా ఉండే క్షణాలు మొత్తానికి అన్ని సురక్షితముగా ఉన్నాయి. ఒక విధముగా చెప్పదలచినచో ఏ కోణంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూసిన కూడ అల్లాహ్ తాలా ఆదే కోణంలో హుజూర్ (స) ఆలోచనలను, వ్యవహారశైలిని సమకూర్చి ప్రపంచం ముందు ప్రవేశపెట్టాడు. ఇంత జరిగినా కూడ హుజూర్ (స) తమ శత్రువుల ముందు రణరంగంలో నిలకడగా ఉండడం, వివేకంతో వ్యవహరించేవారి దృష్టిలో గౌరవాన్ని పొందడం అసాధారణ అద్భుతం కాదు. అన్ని రకాల పరీక్షల తరువాత లభించిన ఈ గౌరవం మఖామ మ్మహమూద కాకపోతే మరేమిటి?. సత్యమేమనగా, హుజూర్ (స)జీవితపు ఘటనలో ఒక రోజు ఘటనలకు సమానంగా కూడ ఇతర ప్రవక్తల జీవితాలు సురక్షితముగా లేవు. కావున ఇలాంటి గోప్యమైన ఉనికి గల వ్యవక్తిని గూర్చి ఎవరైన ఎదురు ప్రశ్నలు వేసినచో ఎలాంటి ప్రశ్నలు వేయుదురు. కావున ఏజాతి వారైన తమ ప్రవక్తపై ఇంతగా ఆరోపణలు చేయబడలేదని సంతోషించినచో అది సంతోషం అనబడదు.

నా దృష్టిలో హుజూర్ (స) కోసం అనేక రకాల మఖామ మ్మహమూదలు నిర్ణయించబడ్డాయి. అన్నింటికన్న మొదటి స్థానం ఈ సూక్తి అవతరణ తరువాత హుజూర్ (స) లభించినది మదీనా మన్వరా స్థానం. అక్కడి జీవితం వలన హుజూర్ (స) గారి వైభవం, ప్రశంసలతో కూడిన జీవితం ప్రపంచం మొత్తం వ్యాపించింది. ఈ విషయమే ఈ క్రింది సూక్తిలో పేర్కొనబడింది.

(తఫ్సీరే కబీర్ సంపుటి 4, పుట 374, ప్రచురణ 2010 ఖాదియాన్).

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



**SABIR BURQA HOUSE**
**ALL TYPES OF READYMADE BURQA**

ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కోరియర్ ద్వారా కూడా పంపబడును

CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

నా తల్లిదండ్రులు తమ ప్రతిజ్ఞను పూర్తి చేయుటకు చేయుచున్న కృషిలో నేను భాగస్వామి కావలెను. వారి శిక్షణను స్వచ్ఛందంగా స్వీకరించవలెను. తమ తల్లిదండ్రుల ప్రతిజ్ఞను భంగము చేయకూడదు. ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యత ఇచ్చే మొదటి హక్కు ఒక సమర్పితురాలిది. ఈ ప్రతిజ్ఞను అందరి కంటే ముందు, అందరి కంటే మెరుగ్గా నేనే పూర్తి చేయాలని సమర్పితురాలు భావించవలెను. అనంతరం అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ప్రతి త్యాగమిచ్చుటకు సహనము, స్థిరత్వము ప్రదర్శించవలెను. ఎట్టి క్లిష్ట పరిస్థితులు ఎదురైనను నేను నా సమర్పణ ప్రతిజ్ఞను పూర్తి చేయవలెను. ఈ పిల్లలు తల్లిదండ్రుల కొరకు కనుల చల్లదనమగుదురు గాక! పిల్లలు కూడ తమ తల్లిదండ్రుల ప్రతిజ్ఞలను పూర్తి చేయువైపు దృష్టి సారించవలెను."

(అల్‌ఫజల్ ఇంటర్నేషనల్ 14 ఫిబ్రవరి 2013)

ఓ నా ప్రియమైన అమ్మాయిలారా! మీరు ఈ జమాజఅత్‌నకు చెందినవారు, అంతిమ విజయము ఇస్లాంనకే కలుగు శుభవార్తకు అర్హులు. ఆ విజయమును మీ ద్వారా అల్లాహ్ తఆలా ప్రపంచములో తెచ్చును. ఇంత గొప్ప శుభవార్త బహిర్గతము మీరు పుట్టిన ఈ కాలములో నిర్ణయించబడి యున్నది. మీ తదుపరి సంతానము కూడ ఈ ప్రయత్నము, కృషిలో భాగము పొందుదురు. కనుక చాలా గొప్ప అనుగ్రహము గలవాడైన అల్లాహ్ తఆలా శాంతి మీకు కలుగుగాక! కాని ఈ వాగ్దానము షరతులతో కూడినది. వాగ్దానపు షరతును మీరు పూర్తి చేయవలెను. ఆ షరతు اِنۡ کُنۡتُمۡ مُّؤۡمِنِیۡنَ మీరు విశ్వాసులగుట.

మీరు విశ్వాస నియమములను పూర్తి చేసినచో ఇంత గొప్ప శుభవార్త బహిర్గతమునకు మీరు అర్హులగుదరు. ఇందుకు వర్తమాన ఖలీఫా ప్రతి పిలుపును శిరసావహించుచు దానిని తమ జీవితములో భాగము చేసుకొనుట తప్పనిసరి.

మన అతి ప్రియమైన ఇమామ్ హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ నూతన సమర్పితురాళ్లను ఉద్దేశించి ఇట్లనిరి.

"వక్ఫె నౌ అమ్మాయిలు వక్ఫె నౌ తేదీని ఎన్నడు మరచిపోకూడదు. ప్రపంచములో అందరి కంటే ముందు పుట్టక ముందే తన సంతానమును అంకితము చేసినది ఒక స్త్రీయే. మొట్టమొదటి సమర్పితురాలు స్త్రీయే. ఆమె పేరే మర్యమ్. ఆమెను అంకితము చేయు తల్లిదండ్రులు ఎంత గొప్పగా శిక్షణ చేసిరనగా ఆ అమ్మాయి తన స్థాయిని గుర్తించుచు వక్ఫ్ నిబంధనలను ఎలా పూర్తి చేసినదనగా అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్ వంటి అద్భుత గ్రంధములో ఆ స్త్రీ పుణ్యము, నిష్టాపరత ఉన్నత స్థాయిని పొందుటకు ఒక ఉదాహరణగా భద్రపరచెను. ఈ కాలములో కూడ ఇదే సాంప్రదాయము ప్రకారము మీ తల్లిదండ్రులు కూడ మీరు జన్మించక ముందే మిమ్ములను అంకితము చేసినారు. మీ అంకిత ఈ స్థాయి, సత్కారము ఏదో సాధారణమైనది కాదు. కాని వక్ఫ్ షరతులను పూర్తి చేయుచు ఖిలాఫత్ విధేయతలో తమ జీవితములను గడపడం మొదలు పెట్టినప్పుడే ఈ వక్ఫ్ సత్కారము మీ చేతుల కడియమగును. ఇప్పుడు వక్ఫె నౌ అమ్మాయిలైన మీరు కూడ ఈ పతాకమును విద్య, ఆచరణ ప్రతి మైదానములో ఎత్తయిన శిఖరమున రెపరెపలాడించవలెను. మీరు ఐరోపా కల్పిత స్వాతంత్రములు, వసతుల వైపు తమ హృదయము, చూపును ఆకర్షితము కానివ్వకూడదు. ప్రపంచ క్రొత్త క్రొత్త ఆవిష్కరణలు, వారి ఆకర్షణలో మీరు పడకూడదు. మీ మెదడులలో విద్య, ఆచరణ ఎదుగుదల ఆకాశ ఉన్నతములను పొందే సంకల్పములు కలిగియుండవలెను. మీరు నిజముగనే ఈ ఉన్నతములను పొందవలసినచో ఈ కాలపు ఇమామ్, ఇస్లాం అందమైన బోధనల కాంతితో ప్రకాశింపజేయు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ (అ) రచనలను దృష్టి యందుంచుకోవలెను. వర్తమాన ఖలీఫా మార్గదర్శనములు, ఉపదేశములను తమ కొరకు మార్గదీపములుగా చేసుకొనుము. ఎందుకనగా నేడు ఈ బోధనలే జీవిత వనరులుగా పరిగణింపబడును. తుదకు మానవున్ని శాశ్వత జీవిత వారసులుగా చేయును. జీవిత ప్రదాత విషయములివే. మృతులకు జీవితమును ప్రసాదించును. భూమి నుండి లేపి ఆకాశ శిఖరములకు చేర్చును. అక్కడ దేవదూతలు కూడ వారితో సంభాషించుటకు గర్వపడును. అహ్మదియ్యత్ అనగా స్వచ్ఛమైన ఇస్లాం తప్ప మరెక్కడా ఈ జీవామృతము లభించదను విషయ భావము, అర్థము సదా మీకు కలుగవలెను. మీరీ విషయమును అర్థము చేసుకున్నచో దాని ప్రకారము ఆచరించినచో నూతన సమర్పితులుగా తమ జీవిత ఉద్దేశమును పొందుటకు కృషి చేసినచో, దాని వెలుగులో జీవితములు గడిపినచో నిశ్చయముగా ఇహలోక సఫలము, మోక్షము మీ జీవిత లక్ష్యమగును."

(సందేశము హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ వాఖిఫాతె నౌ రిసాలా మర్యమ్)

మరల లజ్న ఇమాఉల్లాహ్ యు.కె. ఇజ్తిమా సందర్భమున లజ్నకు తమ బాధ్యతల గురించి సూచించు వారిట్లనిరి. "ముస్లిం పురుషుడు, విశ్వాసకురాలు అవలంభించవలసన మరో ప్రత్యేకత విధేయత. అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించవలెను. జమాఅత్ వ్యవస్థ పట్ల సంపూర్ణ విధేయత వహించవలెను. మీరు సత్యముపై స్థిరపడినచో, సత్యమును వ్యాపింపజేయువారైనచో సమాజ అందమును అలంకరించుటలో చాలా పెద్ద పాత్ర పోషించువారగుదురు. తమను తాము లజ్జతో అలంకరించుకొనుట మరో విశిష్టత. ఎందుకనగా లజ్జ కూడ విశ్వాసములో ఒక భాగము. స్త్రీని అల్లాహ్ తఆలా ఎలా కప్పుకోవలెనని ఆజ్ఞాపించినడో అలాగే జాగ్రత్తగా అందము బహిర్గతము కాకుండా కొప్పుకోవలెను. నేడు పశ్చిమలో వ్యాపించుచున్న నిర్లజ్జతతో ఒక అహ్మదీ అమ్మాయి ప్రభావితము కాకూడదు. ఇవి సాతంత్రము పేరిట నిర్లజ్జతలు. ఫ్యాషన్ దుస్తుల ముసుగలో నిర్లజ్జతలు. తన అవసరము మేరకు పని చేయుట నుండి స్త్రీని ఇస్లాం నిలువరించదు. కాని అందము బహిర్గతము కాకుండా కొన్ని షరతులతో ఆమెకు అనుమతి గలదు. స్త్రీ, పురుషుల మధ్య పరద యుండవలెను. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా హజ్రత్ మూసా అలైహిస్సలాం ప్రస్తావనలో ఇట్లనెను. ఒక బావి ప్రక్కన పశువుల కాపరులు తమ పశువులకు నీరు త్రాగించుచున్న చోటుకి వారు చేరిరి. ఇద్దరమ్మాయిలు కూడ తమ పశువులను తీసుకొని దూరముగా కూర్చొనియుండిరి. మీ సమస్య ఏమిటని వారితో వారడిగిరి. ఇక్కడ అందరు పురుషులున్నారు. వీరు తమ పని ముగించుకొని వెళ్లిపోయినచో మేము మా పశువులకు నీరు త్రాగించాలని నిరీక్షించుచున్నాము. ఇది పరద, లజ్జయే. దీని వల్లనే ఆ అమ్మాయిలు ఆ పురుషుల మధ్య పోవుటకు అయిష్టపడిరి. అందుకే పురుషులలో కలియ తిరగడం Mixup Attraction లో ఎలాంటి అభ్యంతరము లేదనుట సమసంజము కాదు. స్త్రీ స్వభావములో అల్లాహ్ తఆలా పెట్టిన లజ్జను ఒక అహ్మదీ అమ్మాయి మరింత ప్రకాశింపజేయవలెను. దానిని మరింత అలంకరించవలెను. మనకు అల్లాహ్ తఆలా ఎంతో స్పష్టమైన బోధన అందించెను. కనుక సంకోచించకుండా తమ లజ్జ, ముసుగు వైపు అహ్మదీ అమ్మాయి శ్రద్ధ వహించవలెను."

వక్ఫె నౌ అమ్మాయిలనుద్దేశించి హుజూరె అన్వర్ ఇట్లనిరి.

"ఇప్పుడు ఇక్కడ కూర్చున్న వక్ఫె నౌ అమ్మాయిలకు నేను చెప్పునదేమనగా తమలో విశ్వాసము కలిగించుకొనుట వారి కర్తవ్యము. సత్యమును పుట్టించుకొనుము. నిరాడంబరత కూడ పుట్టించుకొనుము. అల్లాహ్ తఆలా ఆదేశములను ఆచరించుటకు వాటిని అర్థము చేసుకొనుటకు ప్రయత్నించుము. అర్థము చేసుకోనంత వరకు ఆచరించలేము. అల్లాహ్ తఆలా స్మరణ వైపు కూడ దృష్టి సారించుము. తద్వారా ముస్లిం విశ్వాసకురాలు అనబడుదురు. అనంతరం ఆచరణీయ జీవితములలోకి వచ్చి ఇస్లాం సేవ సరియైన హక్కు చెల్లించుము."

*(ఖితాబ్ వార్షిక ఇజ్తిమా యు.కె 2005)*

"ఓ నా ప్రియమైన విద్యార్థినులు, వాఖిఫాతె నౌ! ప్రజలు తమ తోటలను అలంకరించుటకు, వారి తోటలు సుందరంగా కనిపించుటకు దూర దూరము నుండి వృక్షములను తెప్పింతురు. ఇదే విధముగా అల్లాహ్ తఆలా తోటలో





EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 07 SEP 2023 Issue No. 36.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఫనాలా వృక్షము లేదని అనకుండా దేవదూతలు ప్రతి చోట నుండి పుణ్యవంతులను స్వర్గములోకి తీసుకొత్తురు. కనుక తమలో మంచి విషయములను పుట్టించుకొనుము. మీరిలా చేసినచో స్వర్గ వృక్షమగుదురు. మంచి వృక్షముపై మంచి ఆకారం, మంచి సువాసనతో కూడిన రుచికరమైన, తియ్యటి ఫలములు పండును. ఇదే విధముగా మీరు మీ విశ్వాసమును సుందర ఆకారము, సువాసన గల, రుచికరమైన, తియ్యదనము గల దానిగా చేయుము. మీరిలాంటి వృక్షము అయినచో దేవదూతలు మీరెక్కడున్నను అక్కడి నుండి తీసుకొని మిమ్ములను అల్లాహ్ తఆలా స్వర్గములో తీసుకెళ్లుదురు. ఎందుకనగా ఈ వృక్షములు లేనిదే నా తోట సంపూర్ణము కాదని అల్లాహ్ తఆలా అనును."

*(ఓఢ్నే వాలియోఁ కె ఫూల్)*

ఇటువంటి తోట వృక్షములగుటకు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఉపదేశములను మనసా వాచా ఆచరించుట తప్పనిసరి. హుజూరె అన్వర్ ఇట్లనిరి.

"వఖ్ఫె నౌలో చేరుట కేవలం ఒక లేదా పదవి కాదు, ఇదొక బాధ్యత. కనుక మీరు వఖ్ఫె నౌలో చేరిన సత్కారము పొందినారని ఆనందపడకూడదు. మీరు వఖ్ఫె నౌలో చేరినందుకు బాధ్యతలను అర్థము చేసుకొనుటకు ప్రయత్నించవలెను. మీకు మీ కర్తవ్యములు, బాధ్యతలు తెలిసియుండవలెను. సమంజసమైన దుస్తులు, ముసుగు ప్రామాణికము మీకు తెలిసియుండవలెను. మీరెలాంటి విద్యను అభ్యాసించాలో, ఎలా ఆ విద్యను జమాఅత్ మంచి ప్రయోజనము కొరకు ఉపయోగించాలో తెలిసియుండవలెను. ఇలా కానిచో కేవలం వఖ్ఫ్ టైటిల్‌నకు ఎలాంటి ప్రాముఖ్యత లేదు.

జమాఅత్‌నకు వైద్యులు, ఉపాధ్యాయులు, అనువాదకులు, పత్రికాకారులు అవసరము. ఇతర మైదానములు అహ్మదీ అమ్మాయిలకు సమంజసమైనవి. త్యాగములిచ్చు సభ్యుల అవసరము గలదు. తద్వారా జమాఅత్‌నకు ప్రయోజనకరమైన వ్యక్తిత్వములుగా నిరూపితమగు రీతిలో తమ పిల్లలను చక్కదిద్దవలెను. జమాఅత్‌నకు ప్రయోజనకరమైన వారిగా నిరూపితమగు విధంగా తన సంతానమును తీర్చిదిద్దవలెనని ప్రతి అహ్మదీ అమ్మాయి బాధ్యత తెలిసియుండవలెను. కాని ఒక వఖ్ఫె నౌ అమ్మాయికి ఈ విషయంలో అనేక అధిక బాధ్యతలు గలవు. కనుక అమ్మాయిలు గొప్ప విద్యనభ్యసించాలి. ప్రాపంచిక విద్యతో పాటు ధార్మిక విద్యలో కూడ ఉన్నత ప్రామాణికమును పొందుతారని వారితో కూడ ఆశించనైనది.

ఒక వఖ్ఫె నౌ అమ్మాయి బాధ్యతలు ఎంత ఎక్కువ యున్నాయో స్పష్టమైనది. వివేకము నేర్చుకొనుట ఒక విశ్వాసి స్త్రీకి తప్పనిసరి. తన సంతాన శిక్షణలో దానిని ఉపయోగించవలెను. వివేకము, తెలివి ఒక విశ్వాసి పోగొట్టుకున్న వస్తువులు, ఎక్కడ లభించినా వాటిని తీసుకోవాలని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిరి. మన స్త్రీలు, ప్రత్యేకంగా వాఖిఫాతె నౌ గొప్ప స్థాయి విద్యను పొందవలెను, అనంతరం ఆ విద్య ద్వారా ప్రపంచమునకు లబ్ది కలిగించుటకు కృషి చేయవలెను.

మరల హుజూరె అన్వర్ ఇట్లనిరి. "స్త్రీ శిక్షణ కొరకు ఖిలాఫత్ నీడన ఒక శాఖను ఏర్పాడు చేయడం జమాఅత్‌పై అల్లాహ్ తఆలా ఉపకారమే. ఒక వైపు స్త్రీలు తమ కార్యక్రమాలను నిర్వహించుచుండగా మరో వైపు ఈ కార్యక్రమము ధార్మిక శిక్షణతో పాటు శారీరక, ఇతర మైదానముల కొరకు కూడ అనివార్యమే. మీరు కూడ ఈ లజ్న సభ్యురాల్లు అయినందున ఈ శాఖలో భాగస్వాములే. వాఖిఫాతె నౌ అయినంత మాత్రాన మీరు లజ్న, నాసిరాత్‌తో వేరని భావము కాదు. వాఖిఫాతె నౌ ఇతరుల కంటే అధికంగా లజ్న,నాసిరాత్ కార్యక్రమములలో పాల్గొనవలెను. తమను తాము సంపూర్ణముగా జమాఅత్ కొరకు అంకితము చేసినవారు మీరు. నేను ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతమివ్వలెననే భావనతో మీరు ప్రతి పని చేయవలెను. మీరీ భావనతో ముందుకు వచ్చినప్పుడు ఫలానా పదవిదారుని వలన ఈ సేవ నుండి తప్పుకునే ఆలోచన మీరు చేయలేరు. పదవిదారుని ప్రవర్తన ఎలా యున్నా వాఖిఫాతె నౌగా నేను పూర్తి విధేయతను కనబర్చి, అంకిత స్ఫూర్తిని నిలబెట్టాలి, తమ ప్రతిభను స్థోమతలన్నిటిని ధర్మము కొరకు వినియోగించాలని మీరు భావించవలెను."

మరల హుజూరె అన్వర్ ఇట్లనిరి. "నేను మరో విషయము సూచించదలచితిని. మీలో అధికులు వివాహము చేసుకున్న వయసునకు చేరినారు. ఇప్పుడు అల్లాహ్ తఆలా కృపానుసారము సంతానము కూడ కలిగినది. ఇంకా జమాఅత్ సేవ కూడ చేయుచున్నారు. మీ పిల్లల వైపు మీరు సంపూర్ణ దృష్టి సారించుట మీ మొదటి, ప్రాథమిక బాధ్యత. ఏదేని ప్రతిభతో కూడిన జమాఅత్ యొక్క ఒక పని కూడ చేయవలెను. మా ప్రతిభను సరియైన రీతిలో వినియోగించడం లేదని, మాకు సేవ చేయుటకై మెరుగైన అవకాశము ఇవ్వబడలేదని భావించకుము. మీ విద్యకు అనుగుణమైనదా లేదా అని ఆలోచించకుండా మీకు సేవ చేయు అవకాశము ఇచ్చుచున్నారు. తమ పూర్తి సామర్థ్యముతో మీరు జమాఅత్ సేవ చేయవలెను. మేధా శక్తిని ప్రకాశవంతము చేయుటయే విద్యాభ్యాస కారణము. మీ విద్యకు అనుగుణమైన కార్యవే జమాఅత్ తరపున ఇవ్వవలెనని ఎన్నడు భావించకూడదు. మీకిటువంటి బాధ్యత ఇచ్చినచో మీక సేవ చేయు అవకాశమిచ్చుచున్నారనేది ఒక అనుకూల చర్య.

కనుక అల్లాహ్ తఆలా ఆదేశములను అన్వేషించుము. తరువాత వాటిని ఆచరించుటకు కృషి చేయుము. సదా తమ ప్రార్థనలను కొనసాగించుము. తమ బాహ్య పద్ధతిని కూడ ఇస్లామీయ సాంప్రదాయము ప్రకారము మార్చవలెను. ఫ్యాషన్, క్రొత్త రకాల దుస్తులు మీ ఉద్ధేశము కాకూడదు. మీరు అల్లాహ్ తఆలా ఆజ్ఞను పాటించుచు నిష్టాపరత వస్త్రధారన గల దుస్తులను ధరించవలెను. మీరు నిష్టాపరత దుస్తులు ధరించినచో అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు సదా కృషి చేయువారగుదురు. మీ ఉద్ధేశము అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుట అయినచో అల్లాహ్ తఆలా ఆదేశించిన విధముగనే మీరు ఆచరింతురు. ప్రపంచము మీ ఉద్ధేశము కాక ధర్మము, విశ్వాసము మీకు అన్నిటికంటే ఎక్కువ ముఖ్యమైనవి."

*(ఖితాబ్ వార్షిక ఇజ్తిమా వాఖిఫాతె నౌ 2015)*

చివరలో హుజూరె అన్వర్ ప్రార్థనాత్మక పంక్తితో నేను నా ఉపన్యాసమును ముగింతును. హుజూర్ ఇట్లనిరి. "అల్లాహ్ తఆలా ఆదేశములను సదా ఆచరించు అనుగ్రహము అల్లాహ్ తఆలా మీరందరికి కలిగించుగాక! మీ ఆచరణ, మీ శిక్షణ వలన మీ ఒడిలో పెరుగుచున్న ప్రతి బాలుడు అహ్మదియ్య ప్రపంచానికి ప్రకాశవంతమైన నక్షత్రము అగుగాక! అతడు మీకు కూడ, జమాఅత్ కొరకు కూడ కనుల చల్లదనమగుగాక! పుణ్యముల మీ ఆచరణ వర్తమాన ఖలీఫాను జమాఅత్ శిక్షణ లోప వ్యాకులత నుండి స్వతంత్రమిచ్చునట్లు అగుగాక! మీలో ప్రతి ఒక్కరు వర్తమాన ఖలీఫాకు నిజమైన సహాయకురాలిగా అగుగాక! అల్లాహ్ తఆలా మిమ్ములను ఇందుకు అనుగ్రహించుగాక! ఆమీన్ సుమ్మ ఆమీన్."

నేడు యజమానితో విశ్వసనీయత ప్రతిజ్ఞ చేయుచున్నాము, మనసా,
వాచా నీకే అంకితమగుదుము.

ధార్మిక అమరుల పతాకము ఎత్తుకొని అహ్మద్ ధర్మమును సదా
పాటింతుము.

నీ విధేయతలో తల వంచుచు మొత్తం భూమ్యాకాశమునే స్వయముగా
మార్చి వేయుదుము.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz